18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 01 డిసెంబర్ 2024 | పేజీలు 14

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకా నాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దివ్య దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతీసమేత స్వామి వారి ఉత్సవమూర్తులను బాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో


మిగతా 2లో

## సమాజహితమే నా అభిమతం

### సామాజిక పింఛన్లను స్వయంగా పంపిణీ చేసిన సీఎం

### 2047 నాటికి ఏపిని అగ్రగామిగా చేస్తా..

### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



రాయదుర్గం. మేజర్ న్యూస్ : **రాష్ట్ర ప్రజల అభివృద్ధిలో భాగంగా పేదరిక నిర్మూలన చేయడంలో ఒక విజన్‌తో ముందుకు వెళుతున్నానని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజక వర్గం, బొమ్మనహాళ్ మండలం, నేమకల్లు గ్రామానికి శనివారం ఆయన విచ్చేశారు.**




ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజావేదిక..ప్రజాసేవలో అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. గత వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విధ్వంస పాలన సాగిందని, అవినీతి అక్రమాలకు పాల్పడి రూ.10 లక్షల కోట్లు అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారని ఆరోపించారు. చివరికి ఉద్యోగులకు జీతాలు ఇచ్చే వీలులేకుండా చేశారని ధ్వజమెత్తారు. మద్యం పాలసీ పేరుతో అక్రమాలకు పాల్పడి, ఇష్టారాజ్యంగా దోచుకున్నారని విమర్శించారు. చివరికి ప్రభుత్వ కార్యాలయాలను సైతం తాక ట్టుపెట్టే దుస్థితికి ఈ రాష్ట్రాన్ని తెచ్చారని వైసీపీ పాలనపై దుయ్యబట్టారు. ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందు నేను ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టానన్నారు. అలాగే పెంచిన పింఛన్లను ఏప్రిల్, మే, జూన్ నెలలతో కలిపి జూలైలో పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 198 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, తద్వారా 1.20 కోట్ల నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు.

మిగతా 4లో




### నిబంధనల ప్రకారం

## క్లెయిమ్‌లు పరిష్కరించాలి..

### ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ కన్నబాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన క్లెయిమ్ల పరిష్కారం పక్కగా జరగాలని, జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి రికార్డులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని, రాజకీయ పార్టీల నుంచి అందిన అభ్యంతరాలు, ఓట్ల తొలగింపునకు అందిన క్లెయిమ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతనే పరిష్కరించాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ కన్నబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ టీఎస్ చేతన్ తో కలిసి ఓటరు జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్ఓ లు,ఏఈఆర్ఓలతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నిబంధనల ప్రకారం

మిగతా 2లో



### హంద్రీనీవా పంప్ హౌస్ విద్యుత్ పనులకు రూ.2.71 కోట్లు మంజూరు చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనాపురం గ్రామం దగ్గర హంద్రీ నీవా11వ పంప్ హౌస్ విద్యుత్ పనులకు కోసం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రెండు కోట్ల 71 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోనాపురం దగ్గర ఉన్న హంద్రీనీవా 11వ పంప్ హౌస్‌ను సోమవారం 2వ తేది సందర్శించే అవకాశం ఉంది.

### అవినీతి అక్రమాలు చేసినప్పుడు

## కనపడలేదా?

### రోల్ మోడల్ అంటే ఏమిటో చూపిస్తాం తాడిపత్రికి రండి అంటూ సవాల్



నగర మేయర్ మాజీ ఎమ్మెల్యే కార్పొరేటర్ల పై తాడిపత్రి కౌన్సిలర్ల ధ్వజం

అనంతపురం మేజర్ న్యూస్ : గత ఐదేళ్ల కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అండగా పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడిన విషయాలను పూర్తిగా మరచిపోయారా అంటూ తాడిపత్రి కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం తాడిపత్రి పట్టణంలో వారు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. కోవిడ్ సమయంలో కూడా అవినీతి అక్రమాలకు పాల్పడి బ్లీచింగ్ పౌడర్ ని కూడా వదలకుండా వాడుకున్న దౌర్భాగ్యమైన చరిత్ర మీదని తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వ అండదండలతో చెత్తను తొలగించే విషయంలో చెత్తను రీసైక్లింగ్ చేసే విషయంలో అనేక అక్రమాలకు పాల్పడిన నీచ చరిత్ర మీదనీ మండిపడ్డారు. కేవలం ఎవరో బలవంతంగా కూర్చోబెడితే వచ్చి ప్రెస్ మీట్ పెడుతున్నారే తప్ప వారికి కూడా ఇష్టం లేదనే వాస్తవం తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రంలోనే అత్యంత ఘనత సాధించిన తాడిపత్రి మున్సిపాలిటీ రోల్ మోడల్ గా ఉందని దానిని ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలియజేశారు. కనీసం మాట్లాడేందుకు కూడా అర్హత లేదంటూ మండిపడ్డారు. చెత్తను రీసైక్లింగ్ పేరుతో 26 కోట్లను దోపిడీ చేసిన దౌర్భాగ్యమైన చరిత్ర మీది ప్రస్తుతం నీతులు మాట్లాడడం మానుకోండి అని హెచ్చరించారు. మున్సిపాలిటీ ఆదాయం పెంచే విధంగా తీసుకోవాల్సిన చర్యల గురించి జెసి

మిగతా 03



### ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని శనివారం తాడిపత్రి నియోజకవర్గ శాసన సభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని నేమకల్లు లోఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబును కలిసి మేమెంటోను అందజేశారు. అనంతరం తాడిపత్రి నియో జకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధి పనుల ను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## గ్రంథాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని నార్పల శాఖ గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పలు రికార్డులను, రిజిస్టర్లను ఆమె పరిశీ లించారు. గ్రంథాలయంలోని సౌకర్యాలపై పాఠకులను అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు అందు బాటులో ఏ పుస్తకాలున్నాయో, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యా ర్థుల కోసం ఏ పుస్తకాలు తెప్పిస్తున్నారని అడిగి తెలుసుకోవడం జరిగింది. మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ,యువకులు గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రంథాలయ సెస్ బకాయిలు వసూలు చేయాలని తెలిపారు. ఆలయానికి ప్రహరీ గోడ నిర్మించి గ్రంథాలయ పరిసరాలను అపరిశుభ్రంగా వుంచాల ని పలువురు పాఠకులు కార్యదర్శికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయఅధికారిని జీవన, సిబ్బంది,పలువురు పాఠకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

కొలువు ధీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్న ప్రసాద వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, లీలావతి, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసాపెన్షన్లు పంపిణీ లో భాగంగా బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే నవంబర్ 30 శనివారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5,718 పెన్షన్లకు గాను 5390 పంపిణీ చేయడం జరిగిందని 94.26% పంపిన అయిందని, ఇంకా మిగిలిన పెన్షన్లను రేపు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

## అరవకూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన మండల టిడిపి నాయకులు పుట్ట నరేష్



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం అరవ కూరు గ్రామంలో శనివారం ఉదయం పింఛన్ల కార్యక్ర మంను మండల టిడిపి నాయకులు పుట్ట నరేష్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరియు రాష్ట్రంలో ఇంతవరకు ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి పోయాయి, అయితే ఇంతవరకు ఒక్కరోజు ముందే పింఛన్లు పంపిణీ చేయలేదు. తెలుగుదేశం పార్టీ మాత్రమే పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఏదైనా కారణాల వల్ల వరుసగా రెండు నెలలు పింఛన్ తీసుకోకపోతే మరుసటి మూడో నెల మూడు పింఛన్లు తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 48వ డివిజన్లో సూర్యోదయానికి ముందే వృద్ధులకు పెన్షన్ పంపిణీ



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ అందరికీ అందేలా చూడడమే మా లక్ష్యం అని మహేష్ అన్నారు వృద్ధులకు ఎన్టీఆర్ భరో48వ డివిజన్లో సూర్యోదయానికి ముందే పెన్షన్ పంపిణీ 30వ తేదీ శనివారం ప్రతి ఒక్కరికి సూర్య దానికి ముందే అందరికీ అందేలా చూసామని ఆయన చెప్పుకొచ్చారు

## నిబంధనల ప్రకారం క్లెయిమ్‌లు పరిష్కరించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. క్లెయిమ్ లను ఎప్పటికప్పుడు పరిష్కారించాలన్నారు.దేశంలో పెద్ద ఎత్తున జరిగే ఎన్నికల నిర్వహణలో చిన్న తప్పు జరగకుండా ఉండాలంటే ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన వారిని నూతన ఓటర్లుగా నమోదులో వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తే తప్పులు జరిగేందుకు అవకాశం ఉండదన్నారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో 100 శాతం ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని, బిఎల్వోలకు శిక్షణ కూడా ఇవ్వాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు వారి ఫిర్యాదులను ముందుగానే అందించాలని, క్షేత్రస్థాయిలో నాయకులకు తెలియజేసి అందరూ సహకరించేలా చూడాలన్నారు. 2025 జనవరి 1వ తేదీ నాటికి మెజారిటీ క్లెయిమ్స్, డిస్పోజల్స్ పూర్తి చేయాలన్నారు. ఫామ్-7 దరఖాస్తులను కమీషన్ నిబంధనలు పాటించి తొలగించాలన్నారు. 100 శాతం ప్రతి ఒక్క క్లెయిమ్, అభ్యంతరాలు ఖచ్చితంగా పరిశీలన జరగాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు అందించిన ఫిర్యాదులపై కూడా పరిశీలన తప్పనిసరిగా చేయడం జరుగుతుందని, బిఎల్వోలు మళ్లీ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేస్తారన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా రూపొందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల నుండి అందిన ఫిర్యాదుల విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపడుతున్నామన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి నిబంధనల మేరకు క్లెయిమ్స్ పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 14,08,769 మంది ఓటర్లు ఉన్నారని, జిల్లాలో 1576 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8కు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ ను పరిశీలించడం జరుగుతోందన్నారు. నవంబర్ 24వ తేదీలోపు వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాల ఫిర్యాదులను 29వ తేదీ నుండి గ్రామ పంచాయతీ, మండల, నియోజకవర్గ, రెవిన్యూ డివిజన్, జిల్లా స్థాయిలో విచారణ చేసి పరిష్కరించి 2025 జనవరి 1వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫిర్యాదుల విచారణ చేసి పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరును కూడా తొలగించకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 01.01.2025 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకో వాలని, ఈ విషయమై రాజకీయ పార్టీల నాయకులు కూడా యువకులకు తెలియజేయాలన్నారు. ఈవీఎంలు ఏ విధంగా ఉపయోగించాలి, ఓటింగ్ విధానంపై అవగాహన చేపడుతున్నామన్నారు. ఫిర్యాదుల పరిష్కారం పారదర్శకంగా జరుగుతోందని, తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సహకారం అందించాలన్నారు. డబుల్ ఎంట్రీస్, ఫోటో జాబితా ఎన్నికలు సంబంధిం చిన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అబ్జర్వర్ కు వివరించారు.

## ఎస్‌కేపి డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : సైబర్ మోసాలు, బెదిరింపులు, మరియు శిక్ష అనే అంశంపై కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గుంతకల్లు పట్టణానికి చెందిన గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, ప్రముఖ న్యాయవాది, డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి, మరొక న్యాయవాది బి తిమ్మప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంటర్నెట్ టెక్నాలజీ వచ్చిన తరువాత చాలామంది తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలని దురుద్దేశంతో ఎన్నో విధాలుగా సైబర్ నేరాలకు బెదిరింపులకు మోసపూరితమైన కార్యక్రమాలకు పాల్పడుతున్నారు వీరి కారణంగా సమాజంలో ఎంతోమంది సైబర్ నేరగాళ్ల చేతిలో మోసాలకు గురి అయ్యి భారీ ఎత్తున మోసపోతున్నారని, కావున సమాజంలో ప్రతి ఒక్కరు సౌబర్ నేరాలపై సరైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే బాధితులు చట్ట ప్రకారం చేపట్టవలసిన చర్యలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్ విభాగాలు ఇంచార్జి అధ్యాపకులు డాక్టర్ ఎస్ పావని మరియు అధ్యాపకులు డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, సంయుక్తంగా నిర్వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపల్ కంప్యూటర్ అధ్యాపకులు సీఎం కిషోర్ కుమార్, డి శివశంకర్, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మావతమ్మ పదవి విరమణ సందర్భంగా ఏఐటియుసి, అధికారుల ఆధ్వర్యంలో సన్మానం

గుంతకల్లుఅర్బన్, మేజర్ న్యూస్ : పబ్లిక్ హెల్త్ 4వ డివిజన్లో పద్మావతమ్మ



పదవి విరమణ సందర్భంగా ఏఐటియుసి, అధికారులు ఆధ్వర్యంలో ఆమె ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘము గౌరవ అధ్యక్షులు వీరభద్రస్వామి, అధ్యక్ష కార్యదర్శులు చిన్న కొండయ్య, నరస య్య ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఇన్స్పెక్టర్ గోవింద రాజులు, మేస్త్రి శకుంతలమ్మ, సెక్రటరీ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ విధుల్లో అనేక సమస్యలు వచ్చినా సున్నితంగా అధికారులతో సమస్యలు పరిష్కరించుకుంటూ 62 సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు ఆరోగ్యంగా పనిచేసే, పదవి విరమణ పొందుతున్న పద్మావతమ్మ శేష జీవితం ఆరోగ్యంగా గాను ,ఆర్థికంగా కుటుంబ సభ్యులతో నూరేళ్లపాటు సంతోషంగా జీవించాలని, ఆమెకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే మున్సిపల్ అధికారులు చెల్లించే విధంగా చూడాలని పాల్గొన్న నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్న పెంచలయ.రమేష్ కృష్ణ ఇందిరమ్మ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## బసాపురం ఆంజనేయస్వామికి ఆకు పూజలు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని శ్రీ బసాపురం ఆంజనేయస్వామి కి శనివారం భక్తులు ప్రత్యేకమైన ఆకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దుర్గా చైతన్య మాట్లాడుతూ జాతక చక్రంలో శని మహర్దశ ఉన్నవారు శనివారం శ్రీ బసాపురం ఆంజనేయస్వామి ని దర్శించుకుంటే శని దేవుని అనుగ్రహం కలుగుతుంది అని తెలిపారు. అదేవిధంగా రుణ బాధలు, ఆరోగ్య సమస్యలు, పిశాచా బాధలు, నుండి విముక్తులు అవుతారని తెలిపారు, శనివారం రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు.

## రాందుర్గం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం రాందుర్గం ఆంజనేయ స్వామి కి శనివారం ఆలయ పూజారి సంజీవ్ రాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురంనకు చెందిన కుమార్ దంపతులు స్వామికి ఆకు పూజ చేశారు. భక్తులు రాత్రి భజనలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

## రాయంపల్లిలో ఇంకుడు గుంతల పనులకు భూమి పూజ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇంకుడు గుంతలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నాయకులు, అనంత జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, పంచాయితీ కార్య దర్శి వశికేరి మహేష్ తెలిపారు. శనివారం రేగాటి నాగరాజు ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాయంపల్లి గ్రామ సచివాలయం వద్ద ఇంకుడు గుంతలకు భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ 75 వేల అంచనాలతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామంలో ఐదు మంది సభ్యులు సమూహంగా ఏర్పడి దరఖాస్తు చేసుకుంటే ఇంకుడు గుంతల మంజూరుకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేగటి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా శ్రేణులు గోవిందు, పెద్ద ఎర్రి స్వామి, చిదానంద, మర్రి స్వామి, శివప్ప, రుద్ర గౌడ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సులు రావడంతో గ్రామ ప్రజల సంతోషం

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో బెలుగుప్ప గ్రామానికి ఆర్టీసీ బస్సులు వేయించాడు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పేరుకే బెలుగుప్ప మండల కేంద్రము, ఆసౌకర్యాలకు, సమస్యలకు నిలయం, గ్రామ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా బస్సులు లేవని అధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యం, బస్సులు రాక, ఏవో తూ తూ మంత్రంగా 5,6 బస్సు సర్వీసులు మాత్రమే మండల కేంద్రానికి వస్తుండడంతో సరైన సమయంలో బస్సులు లేక, ప్రయాణికులకు ఆటోలే శరణ్యం అలాంటి సమయంలో బెలుగుప్ప గ్రామానికి ఒకే రోజుమూడు సర్వీసులు (శనివారం) రావడంతో గ్రామ ప్రజలకు సంతోషానికి అవధులు లేకుండా పోయింది, ఎందుకంటారా మండల పరిధిలోని కాలువపల్లికి, గంగవరానికి, గుండ్లపల్లికి గ్రామాలకు పదుల సంఖ్యలో బస్సులు నడుస్తుంటే మండల కేంద్రానికి పట్టుమని 6 బస్సులు కూడా రావటం లేదు, అలాంటి సమయంలో ఒకేరోజు మూడు బస్సులు రావడంతో గ్రామ ప్రజలకు సంతోషంగాక ఇంకేముంటుంది. బెలుగుప్ప గ్రామ టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య బెలుగుప్ప గ్రామానికి బస్సులు లేవని మంత్రి పయ్యావుల కేశవ్ కు విన్నవించుకోవడంతో, బెలుగుప్ప గ్రామానికి బస్సు సమస్య తీరుస్తాను అని, చెప్పిన విధంగా మంత్రి చొరవ




తీసుకొని కొత్త సర్వీసులను నడిచే విధంగా చర్యలు తీసుకొని, ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సర్వీసులు వేయించడం జరిగింది. ఇంకా కొన్ని బస్సు సర్వీసులను త్వరలోనే నడిపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామానికి వచ్చు "బస్సు సర్వీసులు" 1. కళ్యాణదుర్గం నుండి బెలుగుప్ప, ఉరవకొండ, గుంతకల్లు, ఆదోని, ఎమ్మిగనూరు మీదుగా మంత్రాలయం కు బెలుగుప్పకుఉదయం 7:30కు బస్సు సర్వీస్ 2. కళ్యాణ దుర్గం బెలుగుప్ప, గుండ్లపల్లి క్రాస్, కనేకల్ క్రాస్, మీదుగా బళ్లారికి ఉదయం 7.00 గంటలకు ఒక బస్సు3. రాయదుర్గం డిపో బస్సు రాయదుర్గం, గుండ్లపల్లి, బెలుగుప్ప, దుద్దేకుంట, ఆత్మకూరు మీదుగా ఉదయం 8.00 గంటలకు అనంతపూర్ కి బస్సు సర్వీసులను శనివారం నుంచి నడుపుచున్నారు.

కావున బెలుగుప్ప గ్రామ ప్రజలు ఈ సర్వీసులు వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు, టిడిపి నాయకులు తెలిపారు. గ్రామానికి బస్సు సర్వీసులను వేయించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మండల, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పుట్లూరు గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ



తాడిపత్రి మేయర్ న్యూస్: జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి పి.రమ పుట్లూరు శాఖ గ్రంథాలయంను శనివారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రంథాలయం నకు సంబంధిం చిన పలు రికార్డులు పరిశీలిం చడమైనది. ఈ పరిశీలనలో భాగంగా రికార్డులు చూసి సంతృప్తి వ్యక్తి పరిచారు. పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు రావలసిన సెస్ బకాయలను జమ చేపించవలసినదిగా గ్రంథాలయ అధికారికి ఆదేశించడం మైనది. గ్రంధాలయం నందు పుస్తకాలు అందుబాటులో ఉన్న వి, కావున విద్యార్థిని విద్యార్థులు వీటిని వినియోగించుకోవాలని తెలియజేసి నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్. జయరాములు పాల్గొన్నారు.

## ఏఆర్టి కేంద్రానికి రాష్టస్థాయి అవార్డు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఏ.ఆర్.టి కేంద్రానికి రాష్ట్రస్థాయి అవార్డు దక్కిందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మీడియా సమావేశాన్ని ఏఆర్టీ కేంద్రం వైద్యులు సత్యనారాయణతో కలిసి మాట్లాడారు. ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకున అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించిన అనంతపురం ఏఆర్టీ కేంద్రానికి అవార్డు దక్కిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 2020 సంవత్సరంలో కూడా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఏఆర్టీ కేంద్రానికి అవార్డు వచ్చిందని తెలిపారు. మరింతగా సేవలను రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడిన డిజిటల్ అసిస్టెంట్



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వం ద్వారా మంజూరైన ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీకి వెళుతూ డిజిటల్ అసిస్టెంట్ రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన శనివారం గుమ్మగట్ట మండలంలో చోటచేసుకుంది. గుమ్మగట్ట సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న బాధితుడు కె.సందీప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన గుమ్మగట్టలో శనివారం ఉదయమే పింఛన్లు పంపిణీ చేయాలని ద్విచక్రవాహనంలో బయలు దేరినట్లు తెలిపారు. గుమ్మగట్ట సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రోడ్డుకు ఓ పక్క రైతులు వరిధాన్యం ఆరబోశారు. ఆ ధాన్యానికి నల్లటి తార్పాలిన్ కప్పిఉంచారు. అసలే చీకటి, అందులో మంచు కురవడం తో ధాన్యానికి కప్పి ఉంచిటన నల్లటి తార్పాలిన్ కనబడలేదు. అంతా తారురోడ్డులో అగుపించడంతో వాహనం ధాన్యంపైకి వెళ్లడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి మూడు పల్టీలు కొట్టినట్లు తెలిపారు. వాహనం నుజ్జునుజ్జు కాగా, ధాన్యంపై పడిన తనకు చేతికి, ముఖానికి గాయాలైనట్లు తెలిపారు. అక్కడున్న వారు గమనించి గుమ్మగట్ట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు.

## అయ్యప్ప భక్తులకు టీడీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అన్నదానం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు టీడీపీ ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు కొట్టం మాలిక్ బాషా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధరించి దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తోందన్నారు. మాత సామరస్యానికి ప్రతి ఒక్క హిందూ,ముస్లిం తోడ్పాటునందించాల్సిన అవసరం ఉందన్నారు. స్వయంగా ఆయనే భోజనం వడ్డించడం ఎంతగానో ఆకట్టుకుంది.

### మంచినీరు అందించడంలో వైఫల్యం చెందిన

# ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### - సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : వారం రోజులుగా ప్రజలకు మంచినీటిని అందించడంలో వైఫల్యం చెందిన ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేశ్ శనివారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంకులను సప్లై చేయడంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు. గుంతకల్లు పట్టణంలో దాదాపుగా 1,50,000 మంది ప్రజలకు మున్సిపాలిటీ తరపున వారం రోజులుగా మెయిన్ పైపు డ్యామేజ్ అయ్యింది. ఈ విషయం అధికారులకు తెలిసినా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు మంచినీటిని అందించడంలో ఘోర వైఫల్యం చెందినారు. ఇంజనీర్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్లనే ప్రజలకు వారం రోజులుగా మంచినీళ్లు లేకపోవడంతో ప్రైవేటు వాటర్ ట్యాంకుల మీద ఆధారపడి మంచినీళ్ల కోసం ప్రజలు వేలాది రూపాయలు ఖర్చుపెట్టి కొనడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ అవినీతి అక్రమాల మీద విచారణ జరిపి అధికారుల మీద ఔట్సోర్సింగ్ కార్మికుడు మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్, కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, జిలాన్, సత్తార్, తుర్కపల్లి రామాంజనేయులు, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు భాష, నారాయణ, రాందాస్, రంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు నెలలుగా ఆగిన పెన్షన్ ..

### పునరుద్ధరించిన అధికారులు



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన కడపల పెద్దన్న మతిస్థిమితం లేక 7 నెలల క్రితం గ్రామం విడిచి వెళ్ళిపోవడం జరిగింది. విచారించగా ఓ అనాథాశ్రమంలో వుండడంతో ఆయనకు రద్దయిన పెన్షన్‌ని తిరిగి పునరుద్ధరించారు. జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి పెన్షన్ పునరుద్ధరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రద్దయిన పెన్షన్‌ను ఆరు నెలల తర్వాత పెన్షన్ ను పునరుద్ధరించి అందజేయడంతో ఫించన్ దారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరస నాయుడుకు ప్రత్యేక కృత్ఙతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, వీఆర్వో దాదా పీర్, వెల్ఫేర్ సెక్రటరీ శంషాద్ బేగం, వార్డు నెంబర్లు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వణికిస్తున్న చలిలో 5 గంటల నుంచే పెన్షన్ పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ పంపిణీ ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత ప్రభు త్వానికి దీటుగా సచివాలయ సిబ్బందిచే, ఎన్డీఏ కూటమి నాయకులచే వణికిస్తున్న చలిలో ఉదయం 5గంటలకే గడప ముందుకు వెళ్లి ఇంటి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాలంటరీ వ్యవస్థ ద్వారా ఈ పెన్షన్ పంపిణీ చేసేవారు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయం సిబ్బంది చేనే వైసీపీ ప్రభుత్వం వాలంటరీ ద్వారా పెంచిన పంపిణీకి ఏమాత్రం తగ్గకుండా సచివాలయం సిబ్బందిచే పంపిణీ చేస్తున్నారు. శనివారం 30వ తారీఖునే పెన్షన్ పంపిణీ చేసి అవ్వ తాతల ముఖములో బోసి చిరునవ్వులను ఒకరోజు ముందుగానే వికసించాయి.

## సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన సామాజిక అవకాశాలు

### - డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని కడదరగుంట గ్రామపంచాయతీ నందు శనివారం ఎస్సీ కాలనీ యందు సివిల్స్ రైట్స్ డేను టిపిటి తహసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన సామాజిక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు తమ హక్కులను పొందాలి అని తెలిపారు. ప్రతి నెల చివరి దినమున పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రజలకు హక్కుల గురించి అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఓటు వేయడం న్యాయపరంగా సరైన విచారణ పొందడం ప్రభుత్వ సేవలు పొందడం ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలను చదివించుకోవడం తదితర విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్, విఆర్వోలు రమేష్, ఎర్రమ్మ, గ్రామ సర్పంచ్ లలితమ్మ, పోలీస్ సిబ్బంది, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, ప్రజలు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలు చేసినప్పుడు కనపడలేదా

›› మొదటి పేజీ తరువాయి

ప్రభాకర్ రెడ్డి దగ్గర ప్రత్యేకమైన క్లాసులు తీసుకోవాల్సిన అవసరం మీదనే తెలిపారు. పేదల పేరుతో 70 ఎకరాలు కుటుంబం పై రాపించుకున్న వాడు నీతిమంతుడా అంటూ ప్రశ్నించారు. నగరపాలక సంస్థలో రోడ్ల పేరుతో కాలువల శుభ్రత పేరుతో బ్లీచింగ్ పౌడర్ ను కూడా వదలకుండా మీ డిప్యూటీ మేయర్ చెప్పిన పరిస్థితి మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అనేక చర్యల గురించి తమను అడిగి తెలుసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి మీద అంటూ మండిపడ్డారు.

### నేడు గవి మఠంలో

# అమావాస్య కార్తీక దీపోత్సవం

## వేకువ జామునే గవి సిద్దేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం సంస్థానంలో గవి మఠం పీఠాధిపతులు శ్రీ జగద్గురు చెన్న బసవ రాజేంద్ర మహా స్వాముల ఆదేశానుసారం నేడు (ఆదివారం) అమావాస్యను పురస్కరించుకొని కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు గవి మఠ సంస్థానం సహాయ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక దీపోత్సవ పూజా కార్యక్రమం వివరాలను శనివారం ఆయన విలేకరులకు వెల్లడించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా కొనసాగే అమావాస్య కార్తీక దీపోత్సవాన్ని ఆచార పద్ధతుల ననుసరించి వేడుకగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. శ్రీ క్రోధీనామ సంవత్సరం కార్తీక అమావాస్య 2024 డిసెంబర్ 1 వ తేదీ ఆదివారం వేకువ జాము నుంచే గవి మఠం క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 5 నుంచి 6 గంటల వరకు సుప్రభాత సేవ అనంతరం శ్రీ గవి సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం, విశిష్ట పూజలు జరగనున్నట్లు తెలిపారు. తదుపరి ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రథమ పీఠాధిపతి జగద్గురు కరిబసవ రాజేంద్ర మహా స్వాముల జీవ సమాధికి రుద్రాభిషేకం, విశిష్ట పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల వరకు కార్తీక దీపోత్సవ పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు వివరించారు. ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో సాయంత్రం జరిగే అమావాస్య కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి కృపను పొందవలెనని పిలుపునిచ్చారు. పవిత్ర గవి మఠం సిద్దేశ్వరాలయంలో ప్రతిరోజు ఉదయం అభిషేకం, ప్రతి సోమవారం రుద్రాభిషేకం జరుగునని, భక్తులు విరివిగా పూజ కార్యక్రమంలో పాల్గొని గవి సిద్దేశ్వర స్వామి ఆశీర్వచనం అందుకోవాలని సహాయ కమిషనర్ తెలిపారు.

### అహుడ అభివృద్ధిలో

# పవన్ మార్క్ కనిపించాలి..

## అహుడ చైర్మన్ టిసి వరుణ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నేమకల్లులో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అహుడ చైర్మన్ టీసీ వరుణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీసీ వరుణ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అభివృద్ధిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్క్ కనిపించే విధంగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో అందర్నీ సమన్వయం చేసుకొని, ముందుకెళ్లాలని మీకు అన్ని విధాలుగా ప్రభుత్వ సహాయ సహకారాలు సమృద్ధిగా అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో.. మీ సహాయ సహకారాలతో రాయలసీమలోనే అర్బన్ డెవలప్మెంట్ లో పారదర్శకత లోపించకుండా అహుడాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని వరుణ్ పేర్కొన్నారు.

# ఆలయానికి వంట పాత్రల వితరణ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దన్నగారి పల్లి కి చెందిన శ్రీ రామాంజనేయ దేవస్థానికి అదే గ్రామానికి చెందిన నరసింహ యాదవ్ సొంత నిధులు వెచ్చించి సుమారు 50 వేల రూపాయలు విలువచేసే వంట పాత్రలు అందజేశారు. దేవాలయంలో నిర్వహించి పూజలు, భక్తుల అవసరాలు, వివాహాది శుభకార్యాల కు పెంట పాత్రలో అవసరమంటూ స్థానిక గ్రామ పెద్దలు తెలిపిన మేరకు వారి సూచనల ప్రకారం వంట పాత్రలు అందజేయడం జరిగిందని నరసింహ యాదవ్ తెలిపారు.

### స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన

# ముఖ్యమంత్రి చంద్రబాబు

### ఆనందంలో నేమకల్లు గ్రామవాసులు







**రాయదుర్గం. మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా, బొమ్మనహాళ్ మండలం, నేమకల్లు గ్రామంలో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా పాల్గొని శనివారం లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం 1.30 గంటలకు నేమకల్లు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ముఖ్యమంత్రికి స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతోపాటు, ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య, పన్నులు మరియు శాసన సభ వ్యవహారాల శాఖమంత్రి పయ్యావుల కేశవ్, వెనుకబడిన తరగతుల సంక్షమం, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథితోపాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, పరిటాల సునీత, జేసి అస్మిత్ రెడ్డి, గుమ్మనూరు జయరామ్, బండారు శ్రావణి, ఎం.ఎస్.రాజు, కందికుంట వెంకటప్రసాద్, సింధూర రెడ్డి, ఆర్టీసి కడప రీజనల్ చేర్మెన్ పూల నాగరాజు, మాజీ ఎమ్మెల్యేలు పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర సెర్ఫ్ సీఈఓ వీరపాండియన్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో కలిసి గ్రామంలోని కురుబ పాల్తూరు రుద్రమ్మ ఇంటికి వెళ్ళి ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద రూ.4 వేల వితంతు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా రుద్రమ్మ కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. పనులు చేసుకుని జీవనం సాగించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా గొర్రెల యూనిట్ అందిస్తామని, ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో నివాసం వున్న దివ్యాంగురాలైన బోయ భాగ్యమ్మ ఇంటికి వెళ్ళి రూ.15 వేల వికలాంగ పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె తన తమ్ముడి కుమారుడికి గుండె సమస్య వుందని అందుకోసం రూ.2.80 లక్షలు ఖర్చు చేసుకున్నామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు హామి ఇచ్చారు. అనంతరం ఆయన నేమకల్లు ఆంజినేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రికి వేదపండితులు ఆశీర్వచనాలతో శాలువా కప్పి స్వామివారి ఫోటోను బహుకరించారు. ఈ సందర్భంవగా ఆలయ గోపురం అభివృద్ధి కోసం సహకరించాలని కోరగా, సీజీఎఫ్ నిధుల ద్వారా రూ.3 కోట్లు మంజూరు చేయనున్నట్లు ఆయన హామి ఇచ్చారు. అనంతరం ఆయన నడుచుకుంటూ వెళుతూ వృద్దులు, చిన్నారులు, మహిళలతో ముచ్చటించారు. కిరాణా కొట్టు వద్దకు వెళ్ళి వ్యాపార లావాదేవీల గురించి కిరాణా కొట్టు యజమానిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి గ్రామంలో పర్యటించడంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అందరిలో రెట్టింపు ఉత్సాహం వెల్లివిరిసి పండుగ వాతావరణం నెలకొంది.

# సమాజహితమే నా అభిమతం

▸▸ మొదటి పేజీ తరువాయి

అలాగే దీపం-2 ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీని నవంబర్‌లోనే ప్రారంభించామన్నారు. ఉచిత గ్యాస్ కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు అర్హులేనన్నారు. తొలి విడతలో 50 లక్షలు మంది గ్యాస్ బుకింగ్ చేసుకుని, లబ్ధిపొందారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా గత ప్రభుత్వం భూఖబ్జాలకు పాల్పడి ఎంతో మంది రైతులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగే విధంగా చేసిందని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను సరళీకృతం చేస్తామన్నారు. గత ప్రభుత్వం మద్యపాన నిషేదమని చెప్పి ఇష్టారాజ్యంగా మద్యం రేట్లు పెంచి మద్యం ప్రియుల నడ్డి విరిచిందని ఆరోపించారు. అయితే మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం టెండర్లు పిలిచి, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంతోపాటు మద్యం ప్రియులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. గత పాలనలో ఇసుక మాఫియా, గంజాయి, డ్రగ్స్ మాఫియాలు చెలరేగిపోయాయన్నారు. మా ప్రభుత్వంలో ఇసుకను ఉచితం చేశామని, గంజాయి, డ్రగ్స్, ప్రభుత్వ చౌక బియ్యం అమ్మితే అవే వారికి చివరి రోజులని ఆయన హెచ్చరించారు. అలాగే గత ప్రభుత్వం చెత్తపై పన్ను విధిస్తే, మా ప్రభుత్వం ఆ పన్నును తొలగించి, చెత్త లేని పరిశుద్ధమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటోందన్నారు. టీడీపీ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమన్నారు. అందులో భాగంగానే అన్ని పదవుల్లో బీసీలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. అలాగే కులవృత్తుల్లో గీతకార్మికులకు 10 శాతం మద్యషాపులు కేటాయించామన్నారు. అర్చకులకు రూ.10 వేల నుండి రూ.15 వేలకు జీతాలు పెంచినట్లు తెలిపారు. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణులకు రూ.15 వేల నుండి రూ.25 వేల వరకు వేతనాలు పెంచామన్నారు. దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలకు రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచామన్నారు. చేనేతలకు జీఎస్టి ఎత్తివేశామన్నారు. భవిష్యత్తులో సెల్ ఫోన్ ద్వారా పౌరసేవలు అందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకూడదని, అలా పాల్పడితే సహించే ప్రసక్తేలేదన్నారు. రైతులను కూడా అన్ని విధాల ఆదుకుంటున్నామని తెలిపారు. రాయలసీమలో అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా రైతులకు 90 శాతం సబ్సీడితో డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు అందిస్తున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండగా, అప్పుల పాలవుతున్న రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ, పెట్టుబడి ఇవ్వడంతో ద్వారా ఆదుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో గత పాలకుల నిర్వాకం వల్ల రోడ్లన్ని గుంతలమయంగా మారాయని, గుంతలు లేని రోడ్ల




నిర్మాణం కోసం 30 వేల పనులకు రూ.861 కోట్లు మంజూరు చేశానని, అంతేకాకుండా మరో రూ.500 కోట్లు ఇవ్వన్నుట్లు తెలిపారు. సంక్రాంతిలోగా రాష్ట్రంలోని రోడ్లన్నింటిని గుంతల రహిత రోడ్లుగా మార్చడానికి యుద్ధప్రాతిపాదికన పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. బాబువస్తే జాబువస్తుందని నాపై నమ్మకం వుంచుకున్న నిరుద్యోగుల కోసం 25 కొత్త పాలసీల ద్వారా 5 నెలల్లో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులతో 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా శ్రీకారం చుట్టామన్నారు. అలాగే మరి కొంత మంది నిరుద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హెూం ద్వారా ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. జిల్లాలో కియా పరిశ్రమ ఏర్పాటు నావల్లే జరిగిందన్నారు. అంతేకాకుండా తాగు, సాగునీరు అందించడానికి హంద్రి నీవా పనులు చేపట్టన్నుట్లు తెలిపారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న నన్ను మీరు ఆశీర్వదించాలని రాష్ట్రాన్ని అదోగతిపాలు చేసి రాష్ట్రాన్ని రావణకాష్టగ చేసిన వైసీపి నాయకులను ఉపేక్షించబోమన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి రాష్ట్రంలో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈగిల్ అనే ఫోర్స్ పెట్టి అన్ని ప్రాంతాల్లో నిఘా పెంచినట్లు ఆయన తెలిపారు. ఎవరైన మాఫియాకు పాల్పడితే వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య, పన్నులు మరియు శాసన సభ వ్యవహారాల శాఖమంత్రి పయ్యావుల కేశవ్, వెనుకబడిన తరగతుల సంక్షమం, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథితోపాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, పరిటాల సునీత, జేసి అస్మిత్ రెడ్డి, గుమ్మనూరు జయరామ్, బండారు శ్రావణి, ఎం.ఎస్.రాజు, కందికుంట వెంకటప్రసాద్, సింధూర రెడ్డి, ఆర్టీసి కడప రీజనల్ చేర్మెన్ పూల నాగరాజు, మాజీ ఎమ్మెల్యేలు పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర సెర్ఫ్ సీఈఓ వీరపాండియన్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు శిక్షణ తరగతులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు శిక్షణ తరగతులు కదిరి డివిజన్ స్థాయి లో రెవెన్యూ డివిజన్ కార్యాలయం కదిరి నందు జరిగినాయి. ఈ సందర్భంగా రాజశ్రీ రెవెన్యూ డివిజన్ అధికారి శర్మ, జిల్లా మాస్టర్ ట్రైనీ ఉప కార్యనిర్వహక ఇంజనీర్ గంగాద్రి మాట్లాడుతూ సాగు నీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆమోదం తెలిపి ఉన్నదని తెలిపారు. డివిజన్ స్థాయిలో మైనర్ ఇరిగేషన్ 18 సంఘాలు ఉన్నాయని తెలిపినారు. డిసెంబర్ నెల 5 వ తారీకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. సాగు నీటి సంఘాలకు 8 వ తేదీ ఎలెక్షన్ జరుగుతాయి. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు చేపడతామని , ఎలక్షన్ ఎ విధంగా చెయ్యాలో ఎలక్షన్ ఆఫీసర్లు కు , అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ల కు శిక్షణ తరగతులు నిర్వహిందడమైనది.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి, కదిరి వారు ,ఉప కార్యనిర్వహక ఇంజనీర్, కదిరి వారు సంబంధిత మండలము, కదిరి, గాండ్లపెంట, తనకల్లు, ఎన్. పి.కుంట, తలుపుల , నల్లచెరువు, ఏ ఈ ఈ, ఏఈ , తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు

## ఒక్కరోజు ముందే ఇంటి వద్దకే పింఛన్



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు నేడు 21వ డివిజన్ అంబేద్కర్ నగర్ నందు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ సచివాలయం సిబ్బంది తో కలిసి ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది రాష్ట్ర ప్రజలందరూ కూడా ఒకరోజు ముందే పింఛన్ ను పంపిణీ చేయడం చాలా సంతోషకరమంటూ మాలాంటి పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇంటికి పెద్ద కొడుకులా ఆలోచిస్తున్న సీఎం నారా చంద్రబాబునాయుడు కి పెన్షన్ తీసుకుంటున్న వృద్ధులు దివ్యాంగులు ఒంటరి మహిళలు ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు.

## మురిడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకుపూజ, పుష్పాలంకరణ, వెండి కవచలంకరణ, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్య మండల సభ్యుడు పవన్ ఓ ప్రకటనలో తెలిపారు . అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

## 2న ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక

పరిగి మేజర్ న్యూస్ :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పరిగి మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో 01/04/2023 నుండి 31 -03 -2024 వరకు జరిగిన వివిధ పనులపై 22-11-2024 నుండి 01-12-2024 తేది వరకు 17వ విడత సామాజిక తనిఖి నిర్వహిస్తున్నారు ఈ సామాజిక తనిఖీలో గుర్తించిన అంశములపై ప్రజా ప్రతినిధులతో సోమవారం 02-12-2024 రోజున ఉదయం 10.00 గంటలకు పరిగి మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమము పై ప్రజా వేదిక ఏర్పాటు చేయడమైనది అని ఎంపీడీఓ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు

## అలరించిన చిన్నారి అన్విత నృత్య ప్రదర్శన



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ఆపాస్ రాష్ట్ర గౌరవ సలహాదారుల పదవీ విరమణ కార్యక్రమంలో చిన్నారి అన్విత నృత్య ప్రదర్శన కార్యక్రమం జరిగింది అన్విత యొక్క ప్రతిభకు అందరూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పాల్గొని ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రతిభ ఉంటుంది చిన్న వయసు నుంచి తమ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించుకోవడం చాలా ముఖ్యం తల్లితండ్రులు తమ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహి చాలి అన్నారు

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు అర్చనలు లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యం సమర్పించారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ముక్కు బడులు చెల్లించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేశారు.

# లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 14 న కోర్టు లలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నారని అందులో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా లోని కోర్టు కానిస్టేబుల్ లతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 14వ తేదిన జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని,జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికీ తెలియజేయాలని సూచించారు. ఇందులో ఎక్కువ కేసులు పరిష్కారానికి చొరవ చూపే సిబ్బందికి ప్రోత్సాహాలు కూడా ఉంటాయని సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ సమావేశంలో డిసి ఆర్బి సిఐ శ్రీనివాసులు ,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిసిఎస్ సిఐ శివాంజనేయులు ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# మహిళలు పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరగకండి

### - అసత్య ప్రచారాలు నమ్మకండి - మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** మహిళలు పోస్టాఫీసులకు క్యూ కడుతున్నారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 అందాలంటే పోస్టాఫీసుల్లో ఖాతాలు తెరవాలని, ఇప్పటికే బ్యాంక్ అకౌంట్లు ఉన్నవారు ఆధార్, న్.పి సి.ఐతో లింక్ చేసుకోవాలని కొందరు ప్రచారం చేస్తున్నారు. దీంతో పెద్దసంఖ్యలో మహిళలు పోస్టాఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలో మహిళలు పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలు ఏవైనా డబ్బు రూపంలో అందించాలంటే బ్యాంక్ అకౌంట్, పోస్ట్ ఆఫీస్ అకౌంట్ ఏదో ఒకటి ఆధార్ కు లింక్ అయి ఉంటే చాలు అని తెలిపారు. పూర్తి అకౌంటు లేనివారు మాత్రమే పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసుకొని ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఉండాలని ఎలాంటి ఉత్తర్వులు లేవన్నారు. మహిళలకు ప్రభుత్వం 15వందల రూపాయలు అకౌంట్ లో వేస్తుందని మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలతో పోస్ట్ ఆఫీస్ జీరో అకౌంట్ పేరుతో 2,3 వందల రూపాయలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అహుడ చైర్మన్ టిసి వరుణ్ కలిసిన జస్వంత్ వ్యాస్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడ ) చైర్మన్ గా టీసీ వరుణ్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం తెలుగు యువత నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన నాయకులు జస్వంత్ వ్యాస్.. అహుడ చైర్మన్ టీసీ వరుణ్ వ్యక్తిగత కార్యాలయంలో కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీని ముందుండి ఏకతాటిపై నడిపించిన టిసి వరుణ్‌కు అహుడా చైర్మన్ పదవి వరించడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్, తెలుగు యువత నాయకులు వాల్మీకి నరేష్ , టీడీపీ నాయకులు సుబ్బరాయుడు, నరేష్ యాదవ్ , దుర్గ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధితుల సంఘీభావంగా క్యాండిల్స్ ర్యాలీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హెచ్ఐవి వ్యాధితో జీవిస్తున్న వారికి సంఘీ భావం తెలుపుతూ మరణించిన వారికి శాంతి చేకూరాలని హిందూపురం విభాగం ఐసిటిసి జిల్లా ఆసుపత్రి, చైతన్య స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో చైతన్య స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ తిప్పేస్వామి, ఐసీటీసీ కౌన్సిలర్ బాబు, డిఎస్ఆర్సి కౌన్సిలర్స్, మారుతీ ప్రసాద్, విమలా కుమారి లింక్ ఏఆర్ టి సెంటర్ స్టాఫ్ నర్స్, పూర్ణిమ, ఎల్‌టి సరిత, చైతన్య సంస్థ ఎంఇ ఏ నవీన్ కుమార్, ఏఎన్ఎం, వీహెచ్ఎస్ లక్ష్మి, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.




### నారాయణపురం పంచాయతీలో
## పొగమంచులోనే పింఛన్లు పంపిణీ
### లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేసిన కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల లబ్ధిదా రులకు పింఛన్ మొత్తం అందజేస్తు న్నట్లు నారాయణపురం పంచాయ తీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం తెల్లవారుజా మున పొగ మంచు లోనే ఆయన పంచాయతీలోని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. 30వ తేదీన పింఛన్ మొత్తం అందజేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ..



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెన్షన్ దారులకు ఒకేసారి రూ.7000లు అందివ్వడం అక్కడి నుండి ప్రతినెలా ఒకటో తేదీనే పెన్షన్ అందిస్తూ పెన్షనర్లకు బాసటగా నిలిచిందనీ అయితే ఈ నెల ఒకటవ తేదీ సెలవు దినం కావడంతో ఒక్కరోజు ముందే పెన్షనర్లు కి పెన్షన్ అందివ్వడం ఒకే రోజులోనే నూరుశాతం పెన్షన్లు అందజేయడం గర్వకారణం లబ్ధి చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి హిందూపురం ప్రజల తరఫున కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాప్తాడు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించండి

**-ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**
**-నేమకల్లులో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన పరిటాల సునీత**



**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల్ని, పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పనులు కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు రాయదుర్గం నియోజకవర్గం నేమకల్లుకు వచ్చిన సందర్భంగా ఆమె కలిశారు. ముందుగా ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న సమస్యల్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. పేరూరు, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పనులు కొనసాగించడంతోపాటు భూములు ఇచ్చిన రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల్ని, దెబ్బ తిన్న రోడ్లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తోపుదుర్తి సోదరుల బెదిరింపులతో తెలంగాణకు పోయిన జాకీ పరిశ్రమను రాప్తాడులో మళ్లీ ఏర్పాటు చేయాలన్నారు. దేవాదాయ, పర్యాటక శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులు, విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం, తాగునీటి పథకాల గురించి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు వివిధ శాఖల మంత్రుల దృష్టికి ఈ సమస్యల్నితీసుకెళ్లారు. తాజాగా చంద్రబాబు జిల్లాకు వచ్చిన నేపథ్యంలో మరోసారి ఆయనకు నియోజకవర్గంలో చేపట్టాల్సిన వాటిని ఎమ్మెల్యే సునీత వివరించారు.

# ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపల్స్ భక్తవత్సలం మరియు విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓలు ఆజాద్, రఘునాథ రెడ్డి మరియు బాల మోహన్ ల పర్యవేక్షణలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్, మరియు ఎన్ఎస్ఎస్ పిఓలు ప్రసంగిస్తూ ఎయిడ్స్ అనేది హెచ్ఐవి వైరస్ ద్వారా వచ్చే ప్రమాదకరమైన వ్యాధి అని, ఇది సంక్రమించడం వలన మనిషి శరీరంలో రోగ నిరోధక శక్తి అనేక వ్యాధులు సంక్రమిస్తాయి. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యాధి గ్రస్తుల రక్త మార్పిడి వలన, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజీలు వినియోగించడం ద్వారా ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుంది. ఒకప్పుడు ఎయిడ్స్ ప్రాణాంతమైన వ్యాధిగా పరిగణించేవారు అయితే ప్రస్తుతం శక్తివంతమైన మందులు రావటం వలన దీర్ఘకాలికంగా నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తున్నారు. ఈ ఎయిడ్స్ వ్యాధిని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో, మురికి వాడల్లో నివసిస్తున్న వారికి అందరికీ అవగాహన కల్పించడం వలనాయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండవచ్చునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు లక్ష్మి, సుహాసిని, రిజ్వానా, ఆర్షియా తదితరులు పాల్గొన్నారు.

## 2న సోమందేపల్లిలో ప్రజా దర్బార్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవితమ్మ ప్రకటనలో తెలియజేశారు. మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు వివిధ సమస్యలు పరిష్కారానికి నాందిగా ప్రజా దర్బార్ ఏర్పాటు చేస్తున్నామని అందుకోసం మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకొని తమ సమస్యలపై వినతలను స్వీకరిస్తామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొంటారని అర్జీలు అందజేసే లబ్ధిదారులు ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మేజర్ పంచాయతీలోని 4వవార్డు, సంత మార్కెట్ వీధి, పులేరు రోడ్డు తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి అధికారులతో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంను టీడీపీ జిల్లా మైనార్టీ కార్యదర్శి షేక్ అజ్మతుల్ల మరియు బిల్ కలెక్టర్ చిన్నప్పయ్యలు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అన్ని రకాల పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేస్తూందని తెలిపారు. ఈ కార్య క్రమంలో అబ్దుల్ మాజిద్, ముస్తఫా, జిక్రియా ఖాన్, హుసేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.



# 23 వ వార్డులో పకడ్బందీగా పెన్షన్లు పంపిణీ



**ధర్మవరం మేజర్ న్యూస్:**
పట్టణంలోని 23వ వార్డులో వృద్ధులు వికలాంగులు, వితంతువులకు పకడ్బందీగా పెన్షన్ పంపిణీ శనివారం నిర్వహించారు. ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా డిసెంబర్ 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందే శనివారం ఎన్డీఏ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. దీంతో సచివాలయ సిబ్బందితోపాటు టిడిపి నాయకులు వార్డులోని ప్రతి పెన్షన్‌దారుని ఇంటికి వెళ్లి స్వయానా పంపిణీ చేశారు. పెన్షన్ల పంపిణీ తెలుగుదేశం పార్టీ ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా పెన్షన్ దార్లు మిగిలి ఉంటే సోమవారం అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో 23వ వార్డు ఇంచార్జ్ చికెన్ రాము, మహేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేమకల్లు హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి కవితమ్మ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి జిల్లా అనంతపురం కు రావడం సంతోషదాయకమని ఇక్కడ ఉన్న స్థితిగతులను పరిశీలిస్తారని వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని పరిష్కారానికి ముందడుగు వేస్తారని తమ ఆశా భావాలను వ్యక్త పరిచారు. ఆమెతో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యేలు,నాయకులు, అభిమానులున్నారు.

## చంద్రన్నకు అభినందనలు బికె పార్థ



**సోమందేపల్లి మేజర్ న్యూస్ :** మన ముఖ్యమంత్రి దిశ దశ మార్చే మేధస్సు కలిగి రాష్ట్ర ప్రజలందరి మండల పొందుతున్న చంద్రన్నకు ఇవే అభినందనలు అంటూ బీకే పార్థసారథి పుష్పగుచ్ఛమించి స్వాగతం పలికారు. శనివారం అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేమకల్లు హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు సమస్యలు తదితర వాటిపై క్షుణ్ణంగా వివరించి తమ జిల్లా నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు తెలిసింది. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి జిల్లా మంత్రులు, మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా గ్రీన్ డే




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో గల రూపా రాజా పీసిఎంఆర్ పాఠశాలలో ఘనంగా గ్రీన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఆకుపచ్చ రంగు దుస్తులతో అలరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ విద్యార్థులతో కలిసి చెట్లు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ సకల జీవరాశులు మానవ జాతి సుఖంగా బ్రతకాలంటే, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరం మానవజాతికి ఎంతైనా ఉందని తెలిపారు. పొల్యూషన్ గ్లోబల్ వార్మింగ్ తగ్గించేందుకు ఇప్పటికైనా ఆక్సిజన్ ఎక్కువ ఉత్పత్తి చేసే చెట్లను ప్రతి ఒక్కరూ విరివిగా పెంచి వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు. లేకపోతే మానవజాతి మనగుడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్, కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**-తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు..**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మండలంలోని నసనకోట గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేశారు. తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పింఛన్లను ఒకరోజు ముందుగా పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు పింఛనీదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా సివిల్ రైట్స్ డే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలంటూ జిల్లా వ్యాప్తంగా శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పోలీసులు సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీలలో ప్రజలతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రజల మధ్య అసమానతలు తొలగిపోయినప్పుడే సామాజిక వివక్ష తొలగిపోతుందని అభిప్రాయపడ్డారు. నిరక్షరాస్యత, పేదరికంతో వెనుకబడిన ప్రజల కు పౌర హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పించాలన్నారు. పౌరులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు లకు సహకరించాలని కోరారు. భారత దేశంలో పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాలనీలో వున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## 104 ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** 104 ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీ సత్య సాయి జిల్లా నాయకులు, మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 104 సేవలను ప్రజా ధనము వృధాకాకుండా చూడాలి అని , సకాలంలో వేతనాలు చెల్లించాలని, ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులు.షబ్బీర్, నాగరాజు, చంద్రహాస్,నవీన్, సాయి రాకేష్ రెడ్డి, మంజునాథ్, చోడప్ప, మంజునాథ్, రామయ్య, మొహమ్మద్, దేవరాజు, మారుతి, విజయ్‌లు పాల్గొని సమస్యలపై వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎంపీడీవో పోలప్ప లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసెంబర్ నెల సంబంధించిన పింఛన్లను ఒకరోజు ముందే పంపిణీ చేయడం జరుగుతోందని, ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఆదివారం కావడంతో ఒకరోజు ముందే లబ్ధిదారులకు పింఛన్లు సచివాలయ సిబ్బంది ద్వారా వారి ఇళ్ల వద్దకు వచ్చి అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాటు నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు..



రొళ్ల మండలం న్యూస్: మండల పరిధిలోగల హెొట్టెబెట్ట గ్రామ సమీపాన గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక అలంకరణతో అర్చకులు పూజలు నిర్వహించడం జరిగినది శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకోవడానికి పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం చర్యలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక తెదేప నాయకులు క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పేరుకుపోయిన పారిశుద్ధ్యపై కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మా కాశి బసవరాజ్, మాకాసి వంద్రప్ప, సిద్ధ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా ఒకరి మృతి



రొళ్ల మండలం న్యూస్: రొళ్ల సింగిల్ విండో అధ్యక్షులు ఆవినకుంట తాండకు చెందిన మోతిరామ్ నాయక్ తన వ్యవసాయ పొలంలో రోటోవేటర్ వేస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కిందపడిన మోతీరాం నాయక్ ఊపిరాడక మృతి చెందడం జరిగినది.

# తూతూ మంత్రంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో డెలికేట్ మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి (తాత్కాలిక) అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం శనివారం సాగింది. ఎన్నడూ లేని విధంగా ఈ సమావేశంలో దాదాపు రూ.750 కోట్లు అజెండాను తయారు చేశారు. ఈ సందర్భంగాఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా టిడిపి కౌన్సిలర్లు కమిషనర్ ఛాంబర్‌లో ఉండగా, వైసీపీ కౌన్సిలర్లు కార్యాలయ ఆవరణంలో నిలిచిపోయారు. దీంతో కౌన్సిల్ హాల్ అంతా ఖాళీగా కనిపించింది. అంతలోనే తాత్కాలిక మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి తన ఛాంబర్ నుండి కిందికి వచ్చి ఎందుకు ఇంత నిర్లక్ష్యం, ప్రజాస్వామ్యాన్ని అగౌరపరుస్తున్నారంటూ మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. దీంతో కమిషనర్ సంగం శ్రీనివాసులు చైర్మన్ బలరాం రెడ్డి దగ్గరకు వచ్చి సముదాయించి కౌన్సిల్ సమావేశానికి తీసుకెళ్లారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎంతోదృఢ సంకల్పంతో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని పేర్కొంటూ ప్రస్తుతం అజెండా అంశాలు ఏకగ్రీవంగా తీర్మానం చేశామంటూ టిడిపి కౌన్సిలర్లు చేతులెత్తి బయటికి వెళ్లిపోయారు. దీంతో ఒక్కసారిగా టిడిపి, వైసిపి కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. గత వైసిపి పాలనలో మున్సిపాలిటీకి మంజూరైన నిధుల రద్దు చేయడం పద్ధతి కాదని పార్టీ ఏదైనా అభివృద్ధి ఒకటేనని దీన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసిపి కౌన్సిలర్లు పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ చరిత్రలోనే తొలిసారిగా రూ.700కోట్లకు పైగా పనులకు ప్రతిపాదనల అంశాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన టిడిపి కౌన్సిలర్లు చర్చల పేరుట కాలయాపన చేసిన వైసిపి కౌన్సిలర్లని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, వైస్ చైర్మన్ జాబివుల్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ బలరాంరెడ్డికి అభినందనలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల నూతనముగా మున్సిపల్ చైర్మన్ పదవిని స్వీకరించిన బాలయేసు విద్యాసంస్థల అధినేత బలరాంరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అందులో భాగంగా శనివారం మున్సిపల్ కౌన్సిల్ తొలి సమావేశం ఆయన ఆధ్వర్యంలో జరిగింది. ఈ శుభ సందర్భంగా మున్సిపల్ 35 వార్డ్ కౌన్సిలర్ మద్దన జయరాములు, 25వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జయరాములు మాట్లాడుతూ తన చిరకాల మిత్రులు విద్యాసంస్థల అధినేత బలరామిరెడ్డి చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం హర్షనీయమన్నారు. ఆయన పదవీకాలంలో హిందూపురం ప్రజలకు అన్ని విధాల మేలు జరగాలని ఆశిస్తున్నామని తెలిపారు. హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి బలరాం రెడ్డి హయాంలో అన్ని విధాల ప్రజలకు సేవలు అందించాలని పేర్కొన్నారు.

## అక్రమ ఇసుక తర్లలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

పరిగి మేజర్ న్యూస్ :అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఆర్ఐ సిద్దేశ్వర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పైడేటి సుబ్రహ్మణ్యం దేవస్థానం గ్రామశివారు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పరిగి మండలం జనసేన నాయకులు చెందిన ట్రాక్టర్, జనసేన సురేష్ చెందిన ట్రాక్టర్ నూ స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎలాంటి వారు అయినా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గిరిజనులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ జిల్లాలోని గిరిజన కులాల వారికి నామినేటెడ్ పోస్టుల భర్తీలు అవకాశం కల్పించాలని జీవి పి హెచ్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ కోరారు. ఇప్పటికే పలు నామినేటెడ్ పోస్టులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నియమించిందని, రాయలసీమలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం కోసం గిరిజనులకు అవకాశం కల్పించాలన్నారు. అలాగే గిరిజన తండా పంచాయతీల్లో మౌలిక సదుపాయాల తో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజక వర్గ పరిధిలోని ఆత్మకూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను టిడిపి మండల కన్వీనర్ బోయ గంటి శ్రీనివాసులు స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు శనివారం పంపిణి చేశారు. సచివాలయ ఉద్యోగులతో కలసి పింఛన్‌దారుల ఇళ్ల వద్దకు వెళ్లి సొమ్మును పంపిణి చేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫించన్‌దారులకు ఒక్కరోజు ముందుగానే పింఛన్ సొమ్ము ఇచ్చి వారికి అండగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలంలో గల ఆర్, అనంతపురం, ఆముదాల గొంది గౌరీపురం, ఇతర గ్రామాలలో ఉదయానే నాయకులతో అధికారులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు. ఎమ్మెస్ రాజు, మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి,వీరితోపాటు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్, కస్టర్ ఇంచార్జు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతతోపు వేలంపాట..

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇనగలూరు,రాగే లింగన పల్లి,అగళి,ఇరిగేపల్లి గ్రామాలలో చింత చెట్ల పలసాయానికి వేలంపాట వేయనున్నట్లు ఈఓఆర్డి పద్మ, సెక్రెటరీ రంగనాథ్, సర్పంచులు మంజుల నటరాజ్, సన్నమ్మ రంగయ్య, లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, లక్ష్మమ్మ లింగరాజులు తెలిపారు. 3 వ తేదీ మంగళవారం ఇనగలూరు గ్రామ సచివాలయం వద్ద ఉదయం 10 గంటలకు వేలం పాట వేయనున్నట్లు వారు తెలిపారు. 4వ తేదీ బుధవారం రాగే లింగన పల్లి గ్రామ సచివాలయం వద్ద ఉదయం 10 గంటలకు వేలంపాట వేయనున్నట్లు వారు తెలిపారు. 5వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు అగళి గ్రామ సచివాలయం వద్ద ఉదయం 10 గంటలకు సంతతోపులో ఉన్న చింత చెట్ల పలసాయానికి వేలంపాట వేయనున్నట్లు, ఇదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఇరిగేపల్లి గ్రామ సచివాలయం వద్ద నందరాజున పల్లి, ఇరిగేపల్లి చింత తోపు ను వేలం పాట వేయ నున్నట్లు వారు తెలిపారు. వేలంపాటలో పాట పాడదలచిన వారు ముందుగా 3వే ల రూపాయలు ధరావత్తును చెల్లించి పాడవలసి ఉంటుందన్నారు. వేలంపాట దక్కించుకున్న వారు అదే రోజు మొత్తం నగదును పూర్తిగా చెల్లించవలసి ఉంటుందని వారు తెలిపారు.

## నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు కూడా వేయలేని

# చేతగాని నేత ప్రకాష్ రెడ్డి

- త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తాం - పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడులో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ - జిల్లాలో తొలి గోకులం షెడ్డు పూర్తి చేసింది రాప్తాడులోనే : పరిటాల సునీత



**రామగిరి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంలో కనీసం రోడ్డు వేయించలేని చేతగాని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా గ్రామస్తులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తూ... వారి స్పందనను తెలుసుకున్నారు. అలాగే రాప్తాడు మండల కేంద్రంలో ఇటీవల మంజూరు చేసిన గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి కావడంతో వాటిని ఎమ్మెల్యే సునీత స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గతంలో 500 రూపాయలు ఉన్న పింఛన్ ను వేగంగా 4000 రూపాయలకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. వికలాంగులకు 6వేలు శాశ్వత వికలత్వం ఉన్నవారికి 15 వేల రూపాయల పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున పింఛన్లు తొలగించారని, అలాగే రేషన్ కార్డులు కూడా తీసివేశారన్నారు. వీటన్నింటిని త్వరలోనే తిరిగి మంజూరు చేస్తామన్నారు. పింఛన్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత పాడి రైతుల కోసం గోకులం షెడ్లు మంజూరు చేశారని... వీటిని రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. జిల్లాలోని తొలి గోకులం షెడ్ పూర్తి చేసింది రాప్తాడు మండల కేంద్రంలోనేనని అన్నారు. వచ్చే నెలలో మొత్తం అన్ని పూర్తి చేసి.. రికార్డు స్థాయిలో గోకులం షెడ్లు ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో కనీసం ఒక రోడ్డు వేయకుండా, ఒక అభివృద్ధి పని చేయకుండా పాలన సాగించారని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

# పెండింగ్ కేసులు లోక్ అదాలత్‌లో రాజీ అయ్యేలా చూడండి

### - జిల్లా ఎస్పీ వి రత్న




**పుట్టపర్తి, క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో డిసెంబర్ 14 వ తేదిన కోర్టు లలో జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని అందులో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ వి .రత్న ఐపీఎస్ ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా లోని కోర్టు కానిస్టేబుల్ లతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 14వ తేదిన జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని, ఈ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు మరియు కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు కేసులు పెండింగ్లో ఉన్న కక్షిదారులు వారి కేసులను లోక్ అదాలత్‌లో రాజీద్వారా పరిష్కరించు కొనే విధంగా చర్యలు చేపట్టాలని, కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, ఇరు పక్షాల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఉంటాయని వారికి తెలియజేయాలని సూచించారు. ఇందులో ఎక్కువ కేసులు పరిష్కారానికి చొరవ చూపే సిబ్బందికి ప్రోత్సాహాలు కూడా ఉంటాయని సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ సమావేశంలో డి సిఆర్బిసిఐ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిసిఎస్ సిఐ శివాంజనేయులు ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# 16 నుంచి 21 వరకు ఎస్కేయూ అంతర్ డిగ్రీ కళాశాలల క్రికెట్ పోటీలు

- ఎస్వీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహణ
- ఆసక్తి గల డిగ్రీ కళాశాలల విద్యార్థులు 12వ తేదీ లోపు సంప్రదించాలి
-ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్కేయూ పరిధిలోని అంతర్ డిగ్రీ కళాశాలల క్రికెట్ పోటిలను ఎస్వీ డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 21 వరకు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి తెలియజేశారు. శనివారం స్థాని ఎస్వీ కళాశాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రికెట్‌లో విద్యార్థులు రాణించడానికి అంతర్ క్రికెట్ పోటిలు ఎంతో దోహదపడుతా యన్నారు. తొలిరోజు క్రికెట్ పోటిలను ఎస్వీ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతాయని, ఆ తర్వాత ఆర్డీటి క్రీడా మైదానాలల్లో క్రికెట్ పోటిలు జరుగుతాయని వైస్ చైర్మన్ చక్రధర్‌రెడ్డి తెలిపారు.

ఎస్కేయూ పరిధిలోని ఆసక్తిగల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ నెల 12 లోపు యస్వీ డిగ్రీ కళాశా లోని పిడి .ఎం .శ్రీనివాసులు నాయక్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.యన్.ఏ.వి .ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాటి .శ్రీనివాసులు,ఏ ఓ శ్రీనాథ్, పిడి శ్రీనివాసులు నాయక్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, తాడిమర్రి

## శింగనమల చెరువు ఆయకట్టు రైతులకు అండగా నిలుస్తాం..

### - ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారని టిడిపి నేతలుపేర్కొన్నారు. ఆయకట్టు కింద రైతులు వరి పంట సాగు చేసుకోవడానికి కాలువలకు మరమ్మతు పనులు చేపడుతున్నట్లు ఆయకట్టు రైతులు,పలువురు టిడిపి నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు జేసిబిలతో ఆయకట్టు సాగునీటి కాలువలను శుభ్రం చేస్తున్నట్లు తెలియజేశారు. చెరువు ఆయకట్టు కింద పంట సాగు చేసుకోవడానికి రైతన్నలు సిద్ధం కావాలని వారు తెలియజేశారు. రైతన్నలు పంటల సాగుకోసం చెరువు ఆయకట్టు కింద కాలువలు శుభ్రం చేయిస్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి కి ఆయకట్టు రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకట నారాయణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, ఆయకట్టు రైతులు చాకలి వెంకటేష్ , పెద్ద నాగమని,మాసుల చంద్రమోహన్,బాలకృష్ణ, నారాయణ, గురప్ప రాయల్ , బోయ సత్యనారాయణ,కాయల సురేష్ యాదవ్,కాయల మహేష్ యాదవ్ ,నరసింహ రాయల్ ,ముంతా వెంకటేష్ ,జడేజా,బోయ నాగరాజు,ఫకృద్దీన్ ,మసుద్ ,బోయ విజయ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యారంగాన్ని మెరుగు పరుచుకుందాం

**- జిల్లా ఉపాధ్యక్షులు కే కిష్టప్ప**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఎపియస్‌టిఏ సత్యసాయి జిల్లా ప్రథమ కార్యవర్గ ఐక్యతతో ప్రభుత్వ విద్యారంగాన్ని మెరుగుపరుచుకుందాం అంటూ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు కాలప్ప వారి కిష్టప్ప పేర్కొన్నారు. శనివారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ శుక్రవారం జరిగిన సమావేశం పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వి.కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏపీ ఎస్ టి ఏ. కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు హాజరయ్యారు. అందులో సత్యసాయి జిల్లా ఉపాధ్యాయ ఏపీ ఎస్ టి ఏ కార్యవర్గంలో తమను ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం ఆనందదాయకమని ఎన్నికకు కృషిచేసిన రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందు వలన బడి బాధ్యతభవిష్యత్తు నినాదంతో తమ సంఘం ముందుకు వెళుతుందన్నారు. ఉపాధ్యాయులకు హక్కులు, బాధ్యతలు రెండు కళ్లు లాంటివని హక్కులకోసం పోరాడుతూ, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిద్దాం అని పిలుపునిచ్చారు. యాప్ లు, గూగుల్ షీట్స్, అపార్ వంటి పనులతో ఉపాధ్యాయుల విలువైన బోధన సమయాన్ని హరించి వేయడం తగదని బోధనేతర పనులను తగ్గించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల మనుగడకు గొడ్డలి పెట్టులా వున్న 117 జి.ఓ రద్దు చేయాలని, సిపియస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ ఆలస్యమవుతున్నందున వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. తమతో పాటు కమిటీలో నూతనంగా ఎన్నికైన వివిధ కార్యవర్గ సభ్యులకు ఉపాధ్యాయులకు మహిళ ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు కాలప్ప వారి కిష్టప్ప ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడు ఆనందమే వేరు

**పదవి విరమణ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రఘువీర**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** తనతో విద్యాబుదులు నేర్చుకున్న విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు అత్యంత ఆనందపడే మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడని మాజీ మంత్రి రఘువీరరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బండమీదపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం శనివారం మండల విద్యాశాఖ అధికారి ఓబుళపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పిసిసి మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి గ్రామసర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ జిల్లానేత ఆథావులా ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తనతో విద్య నేర్చుకున్న విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉండి నేను మీ శిష్యుని అని చెప్పుకున్నప్పుడు ఉపాధ్యాయుడు పొందే ఆనందమే వేరుగా ఉంటుందని,ప్రతి ఉపాధ్యాయుడు తన విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశించడం ఉపాధ్యాయ వృత్తికి గౌరవం అన్నారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి దంపతులను దుశ్శాలువా, పులమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కేసన్న, శివన్న, విద్యాకమిటీ చైర్మన్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# టేకులోడులో గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల పరిధిలోని టేకులోడు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పౌరుల హక్కుల గురించి ప్రభుత్వ పథకాల గురించి పౌరుల యొక్క బాధ్యతలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బి జగన్నాథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మునీర్ భాష, గ్రామ రెవెన్యూ అధికారి అశ్వత్త నారాయణ, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు అందరూ పాల్గొనడం జరిగింది.

# హిందూ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు అరాచకాలను నిరసిస్తూ పట్టణంలో స్థానిక చిన్న మార్కెట్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బెంగళూరు ఇస్కాన్ వారు హిందూ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని మైనార్టీ హిందువుల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న సనాతన ధర్మ ప్రచారకులు చిన్మయ కృష్ణ ప్రభువు అన్యాయంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం దేశద్రోహం కేసులో అరెస్ట్ చేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. హిందూ ధర్మం పట్ల ఉన్న ద్వేషాన్ని ప్రతిబింబించే ఈ చర్యలను ఖండిస్తున్నామన్నారు. హిందూ సంప్రదాయాలుఆచారాలను రక్షించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇస్కాన్ బెంగళూరు వారు హిందూ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# నేడు వృద్ధుల అంశములపై కవిత గోష్టి




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో యువ ర్స్ ఫౌండేషన్ జిల్లా రచయితల సంఘం సోమల రాజు ఫౌండే షన్, ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో కవితా గోష్టి ఆదివారం నిర్వహిస్తున్నట్లు రచయిత సంఘం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే ధర్మవరం కవిత ఉత్సవమునకు సంబంధిత ఆహ్వాన పత్రికలో ప్రశంస పత్రంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సోములరాజు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సోమలరాజు శివరాజు నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.పలువురికి రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ పోల ప్రభాకర్ చౌదరి మీదుగా పంపిణీ చేశారు. యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలానాగేంద్ర మాట్లాడుతూ భారతదేశంలో ఇటువంటి వైద్యవిధ్య కార్యక్రమానికి ముందుకొచ్చిన జిల్లా రచయితల సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్ రెడ్ క్రాస్ ప్రతినిధి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మున్ముందు కూడా మా వంతు స్వచ్ఛంద సంస్థ సహకరించాలని తెలిపారు. మెహర్ బాబా వృద్ధుల వైద్య శిబిరముల కేంద్రం నిర్వాహకులు మెహర్ సుజాత మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నుండి వృద్ధుల కోసం ఏర్పాటు చేయుచున్న వరుస వైద్య శిబిరాలు విజయవంతం కావడం జరిగిందన్నారు. నిర్వాహకులు సత్య నిర్ధారణ మాట్లాడుతూ వృద్ధుల కోసం ప్రతి జిల్లలో ప్రత్యేక వైద్యశాల ఏర్పాటుచేయడానికి ఎన్జీవోలతో ముఖాముఖి కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.

**పదవి విరమణ పొందిన**

# బ్యాంక్ క్యాషియర్‌కు ఘన సన్మానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లో క్యాషియర్ గా పనిచేస్తున్న కె నాగరాజు శనివారం పదవి విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి అధ్యక్షతన బ్యాంకు సిబ్బంది మేనేజర్ ముస్తఫా, ఫీల్డ్ ఆఫీసర్ హితేష్ కుమార్, క్యాషియర్ లోకేష్, మెసెంజర్ సత్యనారాయణ, హేమావతి పాల్గొని పదవి విరమణ పొందిన క్యాషియర్ కె.నాగరాజు భార్య భాగ్యలక్ష్మికు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మాన సన్మానించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకులో కొన్ని సంవత్సరాలు నిర్విఘ్నంగా పనిచేస్తూ (శనివారం) పదవి విరమణ పొందడం బాధగా ఉందని బ్యాంక్‌లో పనిచేస్తూ లబ్ధిదారులకు సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకొని పదవి విరమణ పొందారని తెలిపారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.

# తహశీల్దారు మృతికి ప్రగాఢ సానుభూతి

**- డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం తహశీల్దారు కార్యాలయం నందు డిప్యూటీ తహశీల్దారు సూరి ప్రతాప్ యాదవ్ రెవెన్యూ సిబ్బందితో కలిసి శనివారం తహశీల్దారు భరత్ కుమార్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దారు భరత్ కుమార్ జిల్లా నీటి యాజమాన్య సంస్థలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్యంతో మృతి చెందారని, అనంతపురం జిల్లాలోని పలు మండలాలలో తహశీల్దారు గా విధులు నిర్వహించారని తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య పరిస్థితుల వల్ల శుక్రవారం రోజున మృతి చెందడంతో కూడేరు డిప్యూటీ తహశీల్దారు సూరి ప్రతాప్ యాదవ్ రెవెన్యూ సిబ్బందితో కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆపస్ రాష్ట్ర గౌరవ సలహాదారుడి పదవి విరమణ కార్యక్రమం

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు టీ. వెంకటేష్ ప్రసాద్ ( పాఠశాల సహాయకులు,ఇంగ్లీష్.....శ్రీ పొట్టి శ్రీరాములు స్కూలు నగర పాలక ఉన్నత పాఠశాల అనంతపురం ) 1991 సం.లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా చేరి నేటికీ (2024) 34 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ చేశారు.. ఈ కార్యక్రమం శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలకొన్నత పాఠశాల ఆవరణము నందు పాఠశాల ప్రధానోపాధ్యాయుల సుష్మలత అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పాల్గొని ఉపాధ్యాయ వృత్తి గురించి ఎంత విలువైనదని దేశ భవిష్యత్తు ఉపాధ్యాయ చేతుల్లో ఉందని విద్యార్థులను నైతిక విలువలు పెంపొందించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మరియు మాజీ మేయర్ స్వరూప మరియు మాజీ జడ్పిటిసి ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీందర్ రెడ్డి కార్పొరేటర్ శాంతి సుధ ముఖ్య వక్త విభాగ ప్రచారక్ లక్ష్మణ్ జి ,హిమకర్ జి, జగదీష్ పాల్గొన్నారు మరియు జిల్లా, రాష్ట్ర వివిధ సంఘ నాయకులు కూడా పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.తన సర్వీస్ కాలంలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు.ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకున్నారు. వృత్తిరీత్యా నిబద్ధత,నిజాయితీ, స్నేహభావం,తో పని చేశారు. విద్యార్థులకు జాతీయ భావజాలం పెంపొందించే దిశగా నైతిక విలువలు, దేశభక్తి,తదితర విషయాలు బోధించడంతోపాటు మంచి విద్యా ను అందించారు. మరియు సెలవు రోజుల లో వివిధ సేవా కార్యక్రమాలు కూడా విజయవంతం చేశారు. 1978 సంవత్సరం నుండి స్వయంసేవక్ మరియు సరస్వతీ విద్యా మందిరం నందు



ప్రధాన ఆచార్యులుగా, విభాగ కార్యదర్శిగా,గణేష్ ఉత్సవ సమితిలో బాధ్యత( అనంతపురం ) అభయాంజనేయ స్వామి ట్రస్ట్ లో బాధ్యత ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లాలలో గత 25 సంవత్సరాల నుండి జిల్లా మరియు రాష్ట్ర బాధ్యతలు చేపట్టి సంఘం ను ఉమ్మడి జిల్లాలో ఒక స్థాయి తీసుకొచ్చారు. నేటితో పదవి విరమణ పొంది కుటుంబ సభ్యులతో కలకాలం ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పదవి విరమణ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి సత్యసాయి జిల్లా అధ్యక్షులు అమరా చంద్రబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు గోపీచంద్, హర్షవర్ధన్, పిఎస్పీ నాయుడు, నరహరి సీనియర్ నాయకులు భాస్కరయ్య, జిల్లా కార్యదర్శి రమేష్,పవన్ మరియు శ్రీ పొట్టి శ్రీరాములు స్కూలు ఉపాధ్యాయులు అహమ్మద్, సాయప్ప, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, నాగభూషణం నాయుడు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని పదవి విరమణ కార్యక్రమం జయప్రదం చేశారు.

# భూ సమస్యలపై సత్వర నివేదిక ఇవ్వాలి

## – ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత వైకాపాలనలో మండలం లో చేపట్టిన భూ రీసర్వేపై రైతుల నుండి వస్తున్న ఫిర్యా దులు, చౌక దుకాణాల నిర్వహణపై , స్థానిక కేజీబీవీ కాలనీలో ప్రభుత్వ భూములు, ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాలపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని రెవెన్యూ అధికారులు వీటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నివేదిక అందించాలని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అధికారులకు సూచించారు. మండల పరిధిలో చేపట్టిన భూ రీ సర్వే కారణంగా నష్టపోతున్నట్లు రైతులు ఫిర్యాదులు చేస్తున్నా రని, వాటిని పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. స్థానిక కేజీబీవీ కాలనీలో గత ప్రభుత్వాలు నిరుపేదలకు మంజూరు చేసిన పట్టాలు, ఇంటి స్థలాలు, స్టేడియం నిర్మాణానికి కేటాయించిన స్థలం అన్యాక్రాంత మయ్యాయని అనర్ పొందుతున్నారని తమకు న్యాయం చేయాలంటూ ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని, అలాగే ప్రభుత్వ చౌక దుకాణాల్లో నిత్యావసరాల పంపిణీ పై ఫిర్యాదులు అందుతున్నాయని వీటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నివేదిక ఇవ్వాలని అధికారుల కు ఆయన సూచించారు. కేజీబీవీ కాలనీలో నిర్మించిన ఇళ్లకు నేటికీ డోరు నెంబర్లు



కేటాయించక పోవడంతో పంచాయతీ కి రావాల్సిన ఆదాయం రాకుండా పోతుందని వీటిని పరిశీలించాలన్నారు. మండలంలో తాగునీరు, విద్యుత్తు, రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వాటిని సద్వినియోగం జరిగేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన వ్యక్తిగత పంటల భీమాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవడానికి జిల్లా కలెక్టర్కు నివేదిక అందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ చిన్న బాలముని, డిటి గంగన్న, ఈవో ఆడి దివాకర్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాలిచ్చారు.. నేటికీ ఇంటి స్థలాలు చూపని అధికారులు

## – ప్రస్తుత పాలకులైన ఇంటి పట్టాలపై దృష్టి సారిస్తారని ఆశగా చూస్తున్న లబ్ధిదారులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసి ప్రతి ఒక్కరికి పక్కగృహం నిర్మిస్తామని అప్పట్లో వైకాపా ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా వందల ఎకరాల భూములను పేదల కోసం తీసుకొని లక్షల రూపాయల ఖర్చు చేసి వాటిని పంపిణీ చేయకుండా అలానే వదిలి పెట్టడం జరిగింది. నల్లమాడ మండలంలోని గ్రామ సమీపంలో సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించి సాగుచేసుకున్న రైతులకు ప్రభుత్వ అంచనాల ప్రకారం నష్టపరిహారం కూడా చెల్లించింది. వెంటనే కొండగుట్టలో ఉన్న ప్రాంతాన్ని 40 లక్షల రూపాయలు వెక్షించి చదును చేయడం జరిగింది. తదనంతరం లబ్ధిదారులకు పక్కా ఇల్లు కూడా మంజూరు కావడం ఇంటి పట్టా మంజూరైన వారికి అక్కడనే నివాస గృహం ఏర్పాటు చేయడానికి అప్పటి గృహ నిర్మాణ శాఖ అధికారులు జియో ట్యాగ్ నుకూడా ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఆశలు కల్పించారు. కొంతమందికి రెవెన్యూ అధికారులు ఇంటి పట్టాలను కూడా అప్పట్లో పంపిణీ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ కాలనీ వైపు ఎవరు కూడా వెళ్లకపోవడం మరి ఆ కాలనీలో ఇంటి పట్టాలు పంపిణీ చేసినవి చెల్లుతాయా లేదా అన్నా అనుమానాలు కూడా లబ్ధిదారుల్లో వ్యక్తం అవుతుంది. జగనన్న ప్రభుత్వంలో ఇల్లు కాదు ఊర్లో నిర్మిస్తామని ప్రకటించిన ఆ వైపు



అప్పట్లో అడుగులు వేయక పోవడం లబ్ధిదారుల కొంత నిరాశ కలగడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వమైన ఎంతో మంది ఇల్లు లేని నిరుపేదలు మండల కేంద్రంలో అద్దె భవనాల్లో తలదాచుకుని జీవనం సాగిస్తున్నారు. అలాంటి వారికి పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు చొరవ తీసుకుని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వాసులు కోరుతున్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో సోషల్ వీక్ డే సెలబ్రేషన్స్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కోర్టు రోడ్డు లోని శ్రీ చైతన్య పాఠశాలలో సోషల్ వీక్ డే సెలబ్రేషన్స్ ను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. వారం రోజుల నుంచి రోజుకు ఒక ప్రత్యేక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. న్యూస్ పేపర్ రీడింగ్, చిత్రలేఖనము క్విజ్ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, వంటల పోటీలు వారం రోజుల పాటు కొనసాగాయి. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజే శారు. ఇలాంటి వాటిలో కూడా విద్యార్థుల ప్రతిభ గుర్తించి వారిని ప్రశంసించారు. అనంతరం పాఠశాలలో పనిచేసే ఆయాలను, వాచ్ మెన్ లను సెక్యూరిటీ గార్డలను ఏ జిఎం సుబ్బారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం డిన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్ అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్ ప్రైమరీ ఇంచార్జ్ భారతి పాల్గొన్నారు.

# దళితుల ప్రాణాలు పోయిన పట్టించుకోరా..

## – సీఎంను కలవనీయక పోవడం సిగ్గు చేటు.. సాకే హరి

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో దళితుల ప్రాణాలు కోల్పోయిన వారిని ఆదుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బాధితుల కటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం, 20లక్షలు ఆర్థిక సహాయం



ఇవ్వాలని రాష్ట ముఖ్యమంత్రిని కోరుతమాంటే కలవనీయక పోవడం సిగ్గు చేటని రోడ్డు మీద కూర్చొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాకే హరి నిరసన తెలిపారు. 8మంది దళితులు చనిపోయి కుటుంబాలు విధిన పడితే 5లక్షలు చెక్కు అందజేసి చేతులు దులుపుకోవడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంక్షలు, అడ్డంకులు ఉండబోవని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి ని కలవనీయక పోవడంపై సమాధానం చెప్పాలన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్లుట్ల గ్రామ దళిత కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, బీసీ సంక్షేమ సంఘం, సమత సైనిక్ దళ్, అంబేద్కర్ యువసేన నాయకులు సుగుమంచి శ్రీనివాసులు, ఈశ్వరయ్య, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, సంజీవప్ప, రామకృష్ణ, నరేంద్ర, ఆది, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో సీసీ కెమెరాలు పెట్టాలి..

## – టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు

మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండలం ఆముదాల గొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న మరువపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి అదృశ్యమై హత్యకు గురైన ఘటన చాలా బాధాకరం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు అనుమతి లేకుండా విద్యార్థులను బయటకు పంపకూడదు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు తినుబండరాలు బిస్కెట్లు స్నాక్స్ మొదలగునవి పాఠశాల ఆవరణంలోనే పెట్టాలి.మరియు పాఠశాల



గేటు బయట తినుబండరాలు అమ్మే వారికి అనుమతి లేకుండా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలి ప్రతి పాఠశాలకు మెయిన్ గేట్ తో పాటు ఒక వాచ్మెన్ ఉంచాలి ప్రతి గంటకు విద్యార్థుల హాజరు వేయాలి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలియజేసిన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు

# పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించాలి..

## జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు రమావత్ చందు నాయక్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారుతున్నాయి. ఏమాత్రం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా భారీ మొత్తంలో విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గపు చర్య అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు రమావత్ చందు నాయక్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.



పెంచిన విద్యుత్ చార్జీల వల్ల యూనిట్ కు 50 పైసలు పైగా భారం పడుతుందని, తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని చందు నాయక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జై భీమ్ రావ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



## ఒకరోజు ముందే లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ

### - వేకువజామునే పెన్షన్ పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

### - ఆనందం వ్యక్తం చేస్తున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు

మడకశిర, మేజర్ న్యూస్ : సామాజిక పింఛనుదారులకు ఒక రోజు ముందుగానే చేతికి డబ్బులు అందనున్నాయి. డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 30న ( శనివారం ) ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వా మి ఆదేశాలమేరకు పట్టణంలోని 7 వ వార్డులలో' కూటమి ప్రభుత్వం టిడిపి నాయకులు . మాజీ మున్సిపల్ చైర్మన్ తలమర్ల సుబ్బరాయుడు . మాజీ కౌన్సిలర్ నారాయణప్ప, సీనియర్ నాయకులు వైబి నాగరాజు,గంగాధర్, ఎస్సీ సెల్ వైజాగ్ రమేష్, యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్, ఐ టీడీపీ రవి, మంజు,జనసేన నాయకుడు రాధాకృష్ణ, సచివాలయ సిబ్బంది వృద్ధులు . వితంతువులకు ' వికలాంగులకు ' పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, తెదేపా నాయకులు, పింఛన్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివలింగ విగ్రహ ప్రతిష్టాపన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి ఆలయ ఆవరణలో శనివారం శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధ లతో నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, గురు స్వామి తెలిపారు. ఎం.కొత్తపల్లి గ్రామానికి చెందిన ముస్లిం సోదరుడు మహమ్మద్ రఫీ సహాయ సహకారాలతో శివాలయం నిర్మాణం చేపట్టి శివలింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారన్నారు.ఎస్ఐ మల్లికార్జునరెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని, శివాలయం నిర్మాణ దాత మహ మ్మద్ రఫీ దంపతు లు,పురోహితులు పంచరత్న సురేష్ శర్మతో కలిసి శివలిం గాన్ని ప్రతిష్ఠించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారన్నారు. అంతక ముందు శివలింగం విగ్రహానికి నవధా న్యాలు సమర్పించి, జలాలతో శుద్ధి చేసి బిల్వ పత్రాలతో పూజలు నిర్వహించి, శివలింగ విగ్రహ స్పర్శ దర్శన ప్రతిష్టాపన వైభవంగా నిర్వహిం చినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పౌర హక్కులపై అవగాహన ఉండాలి : సిఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : బడుగుల సంక్షేమం, అభివృద్ధి, వారి రక్షణ కోసం రాజ్యాంగంలో పలు అధికరణలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని, కాలనీలలో ఎదురవుతున్న సమస్యలు తమ దృష్టికి తేవాలని పట్టణ సీఐ శివ రాముడు తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఉప్పలపాడు ఎస్సీ కాలనీలో తహసీల్దార్ నారాయణస్వామి ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బడుగుల సంక్షేమం అభివృద్ధి వారి వ్యక్తిగత, సామూహిక భద్రత కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, గురించి వివరించారు. కాలనీవాసులు వ్యక్తిగతంగా, సామూహికంగా ఏదైనా సమస్యలను గురి అవుతున్న తమ దృష్టికి తేవాలన్నారు. వారి సంక్షేమం కోసం అమలు చేస్తున్న చట్టాల గురించి వివరించారు. వ్యక్తిగత కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల గురించి తమ దృష్టికి తెచ్చిన వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.



# పండగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**తనకల్లు ,మేజర్ న్యూస్ :** మండలంలోని బాల సముద్రం, మారప్పగారి పల్లి, కొక్కంటి క్రాస్, పరాకువాండ్లపల్లి గ్రామాలలో శనివారం పండగ వాతావరణంలో ఒక్కరోజు ముందే పింఛన్ పంపిణీ కార్యక్రమంతో పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ నాయకులు సోంపాలెం నాగ భూషణ, మహిళా అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ దేశ చరిత్రలో సామాజిక భద్రత పింఛన్లు అమలు చేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు దక్కిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పింఛన్లు అందిస్తున్నాం న్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లు పెంచామని గొప్పలు చెప్పి ఏడాదికి 250 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. అదే ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి 4



వేల రూపాయలు పింఛన్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త బుగిడే చంద్ర, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం, వీఆర్వో నజీర్ పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు, బూత్ కన్వీనర్ శంకరప్ప, పీజీ శ్రీనివాసులు, సూర్యనారాయణ, తిమ్మరాజు వెంకటరమణ కిషోర్ గౌడ్ బుగ్గిడే నారాయణస్వామి, పెద్ద రెడ్డప్ప, పులి మహేష్ పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గ అధ్యక్షులు కుంచపు గంగరాజు మాట్లాడుతూ వడ్డెర్లందరూ ఏకతాటిపై నిలబడి తమ సమస్యలు పరిష్కార దిశగా సాగాలంటే కమిటీల ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందులో భాగంగా వడ్డెర సామాజిక వ్యక్తులతో సమావేశం ఏర్పాటు చేసి నూతన నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షుడిగా ఈ తోడు క్రిష్టప్ప, ఉపాధ్యక్షులుగా కోటూరు బూడిద గడ్డ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఇడగొట్టు రవిచంద్ర, మహిళా అధ్యక్షురాలుగా ఇడగొట్టు హిమగిరిజ, మహిళా ఉపాధ్యక్షులుగా రమణమ్మ లతోపాటు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వల్లపు ఉత్తన్న, అధ్యక్షుడు కుంచపు గంగరాజు, గౌరవాధ్యక్షుడు వల్లపు గంగరాజు, తాలూకా కమిటీ ఉపాధ్యక్షులు దేరంగుల గంగరాజు,



ప్రధాన కార్యదర్శి పల్లపు వడ్డే బాబు, ప్రచార కార్యదర్శి వల్లెపు నాగార్జున, తలుపుల మండలం జనరల్ సెక్రటరీ జెరిపిటి అనిల్, గాండ్లపెంట అధ్యక్షుడు కుంచపు శ్రీనివాసులు, గాండ్లపెంట ప్రధాన కార్యదర్శి దేరంగుల శ్రీరాములు, యూత్ లీడర్ ఉప్పత్తుల రాజేష్, కదిరి ప్రచార కమిటీ వల్లెపు శివ, వడ్డెర సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు పీట్ల రమణమ్మ, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమ బలోపేతానికి జగ్గుల ప్రకాష్ కృషి ఎనలేనిది

### - 5వ వర్ధంతిలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్పీ నాయకుల నివాళులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ బలోపేతానికి జగ్గుల ప్రకాష్ ఎనలేని కృషి చేశారని ఎమ్మార్పీఎస్,ఎంఈఎఫ్, ఎంఎస్పీ నాయకులు కొనియా డారు. నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి అనంత జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు, దివంగత జగ్గుల ప్రకాష్ 5వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత జగ్గుల ప్రకాష్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలైన ఎంఈఎఫ్, ఎంఎస్పీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లాలో జగ్గుల ప్రకాష్ ఉద్యమ బలోపేతానికి విశేష కృషి చేశారన్నారు. మండలలాల్లో పర్యటిస్తూ కమిటిలు ఏర్పాటు చేసుకుంటూ మాదిగలను ఎమ్మార్పీఎస్ వైపు అకర్షితుల య్యేందుకు ఎంతో సేవలు అందించారని కొనియాడారు. ఆయన మృతి జిల్లా జిల్లా ఎమ్మార్పీఎస్‌కు తీరని లోటని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు



జగ్గుల స్వతంత్ర కుమారి, ఎంఎస్పీ సీనియర్ నాయకులు కెబి మధు,ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న నాయకులు, జానకి రామయ్య నాయకులు నిషార్ అహ్మద్ , రామాంజినేయులు, మహిళా సమాఖ్య నేతలు పద్మావతి , నాగమ్మ , శాంతమ్మ, మహాలక్ష్మి, జయమ్మ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ కోఆర్డినేటర్ కిఫయతుల్లాకు అభినందనలు వెల్లువ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ.కిఫాయాతుల్లా ని పట్టణంలోని అహమ్మద్ నగర్, సిపియం కాలని, నేతాజీ నగర్ కు చెందిన కిఫాయాతుల్లా యువ సైన్యం శు క్రవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కిఫాయాతుల్లా కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ కో ఆర్డినేటర్గా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనయతుల్లా ఆశీస్సులతో పిసిసి అధ్యక్షురాలు షర్మిళమ్మ చేతుల మీదుగా పదవీ బాధ్యతలు చేపట్టిన శు భ సందర్భంగా కిఫాయాతుల్లాకు పుష్ప గుచ్ఛమ్ అందజేసి దుశ్శాలువాతో ఘన సన్మానం చేశారు. రాబోవు కాలమంతా జాతీయ కాంగ్రెస్ పార్టీ వైపే యువత, దేశ ప్రజలు మొగ్గుచూపుతున్నారని రాహూల్ గాంధీ, ప్రియాంకా గాంధీ స్ఫూర్తిని యువ నాయకత్వం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ సైన్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మూడు నెలలు ఫించన్ సొమ్ము ఒకేసారి ఇవ్వడం హర్షనీయం

## – రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వృద్దులు, వికలాంగులు, వితంతువులు ఎవరైనా రెండు,లేక మూడు నెలలుగా వివిధ ఫించన్ సొమ్ము తీసుకోకపోయినా... ఆ సొమ్మును ఒకేసారి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంపై రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నగరంలోని 10వ డివిజన్లోని ఫెర్రర్ నగర్ తెల్లవారుజామున పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు వృద్ధాప్య, ఒంటరి, వికలాంగుల , సామాజిక పింఛన్ పంపిణీని సచివాలయ ఉద్యోగులతో కలసి పంపిణి చేశారు. నరసింహులు మాట్లాడుతూ లబ్ధిదారులు ఒకే నెలలో రెండు పర్యాయాములు పింఛన్ అందుకోవడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఒకనెల పింఛన్ తీసుకోకుంటే ఆ నెల నుండి పింఛన్ ఆపేసేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు నెలలు ఒకేమారు తీసుకోవచ్చని తెలపడంతో మాకు కొడుకులు, కూతుర్ల వద్ద నుండి ప్రతినెలా పరిగెత్తుకుంటూ రావాల్సిన బాధలు తప్పాయని



తెలిపారు. గత వైసీపీ పాలనలో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి కోతలు పెట్టి అర్హులను అనేక కారణాలు చూపుతూ పింఛన్లు ఆపడం జరిగిందని విమర్శించారు. పింఛన్ దారులతో, స్థానిక ప్రజలకు పోతుల లక్ష్మినరసింహులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సారథ్యంలో అర్హులందరికి పింఛన్లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు కంటా దేవి, సచివాలయ అధికారి గురుప్రసాద్ పాల్గొన్నారు.

# బ్రాహ్మణుడి అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్‌యు, వేడుకాపుర ఫౌండేషన్

## – యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్, వేడుకాపుర ఫౌండేషన్ సేవలు మరువలేనివి– కంబలూరు విష్ణు

**యాడికి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కోటవీధిలో నివాసం ఉంటున్న కంబాలూరు రామేశ్వరయ్య అనే పౌరోహిత్యం చేసుకునే బ్రాహ్మణుడు శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది. మృతుడికి ఒక కుమారుడు ఒక కుమార్తె మరియు బంధువులు అంత్యక్రియలకు రాకపోవడం వల్ల యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకల ఫౌండేషన్ సభ్యులను అంత్యక్రియలు చేయడానికి సహకరించమని కొడుకు విష్ణు కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు వెళ్లి కంబాలూరు రామేశ్వరయ్య అంత్యక్రియలను వారి సంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు కోటవీధిలోని రామేశ్వరయ్య ఇంటి వద్ద నుంచి కోన రోడ్డు లోని స్మశానం వరకు పాడే మోసుకుంటూ తీసుకువెళ్లడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బంగారు బాల గంగవరం శ్రీధర్ శేఖర్ కూడా తమ వంతు పాడే మోసుకుంటూ రావడం జరిగింది. బంధువులు లేని వారికి



దేవుడే దిక్కు అంటుంటారు అలాంటి దేవుళ్ళు మీరై మా తండ్రి అంత్యక్రియలను పూర్తి చేసినందుకు మీకు కృతజ్ఞతలు అని ఫౌండేషన్ సభ్యులకు తెలియజేశారు. ఫౌండేషన్ సభ్యులకు కూడా మా కార్యక్రమాలలో అంతిమయాత్ర కార్యక్రమం కాకుండా ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు రక్తదానం చేయించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, తదితర కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామని ఎవరికైనా అవసరమైనప్పుడు మా ఫౌండేషన్ సభ్యులను ఎవరిని సంప్రదించిన మేమంతా కలిసికట్టుగా వచ్చి కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.ఈ అంతిమ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ,సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు చందగాని ధృవనారాయణ, చింతా నరసింహ, సాయి వరపు నాగరాజు, నిచ్చెన మెట్ల చంద్రశేఖర్, టీ లక్ష్మీకాంతమ్మ, కావల సుధాకర్ (వెంకటాం పల్లి),ఎద్దుల పుల్లయ్య (పి ఆర్ పల్లి), వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఇంటింటికి పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమం

## – పాల్గొన్న ఎంపీడీఓ నిర్మలా కుమారి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఓకరోజు ముందుగానే ఆదివారం తెల్లవారకముందే ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేయడం జరిగింది. ఫించన్ల పంపిణీలో భాగంగా వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు వివిధ రకాల ఫించన్ లబ్దిదారులకు పింఛన్ డబ్బులు ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ నిర్మలా కుమారి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ నిర్మలా కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫించన్ దారుల ఇంటివద్దకే వెళ్ళి ఫించన్ల మొత్తం పంపిణి చేసినట్లు తెలియజేశారు. ఎవరైనా ఫించన్ దారులు ఒక నెల ఫించన్ తీసుకోలేక పోయిన వచ్చే నెలలో 2 నెలలు కలిపి పింఛన్ డబ్బులు తీసుకొనే సదుపాయం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఫించన్ దారులు ఎవైనా ఇబ్బంది వుండి రెండు నెలల ఫించన్ తీసుకోలేక పోయిన మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకోవచ్చని ఆమె తెలియజేశారు.మూడు నెలలు కూడా తీసుకోలేకపోతే లబ్దిదారులు తిరిగి దరఖాస్తు చేసుకుంటే పింఛన్ ను పునరుద్ధరించు కోవచ్చని ఎంపీడీఓ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చట్టాలపై అవగాహన

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవలంతాండ గ్రామంలో శనివారం గ్రామస్తులను సమావేశపరిచి వారికి చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని రెవిన్యూ సిబ్బంది తో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టాల గురించి గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి, ఆర్ఐ నాగేశ్వర రావు, విఆర్ఓ గంగాధర గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని బిసినివారిపల్లి గ్రామ శివారులో ముందస్తు సమాచారం మేరకు తనకల్లు ఎస్సై గోపి తన సిబ్బంది తో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో తొమ్మిది మంది పేకాటరాయుళ్ల ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10,150 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఎయిడ్స్ వ్యాధి అవగాహనపై కొవ్వొత్తుల ర్యాలీ



మడకశిర, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి , ఐసీటీసీ ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలో వైద్యాధికారులు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యధికారి మంజువాణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని వారు నిర్వహించారు.అనంతరం మానవహారం గా ఏర్పడి, ప్రతిజ్ఞ చేస్తూ, ఏయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు వైద్యధికారులు అవగాహన కల్పించారు. ఏయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, వ్యాధిగ్రస్థులకు ఏ ఆర్ టి ఏ మందులు ఎక్కడ లభిస్తాయి మరియు హెచ్ ఐవి సోకిన గర్భవతి నుండి బిడ్డకు రాకుండా ఉండాలంటే అవలంభించాల్సిన విధి విధానాలను వారు ప్రజలకు వివరించారు. అదేవిధంగా 2017 హెచ్ ఐవి యాక్ట్ మరియు హెచ్ ఐవి టోల్ ఫ్రీ నెంబర్ 1097 పైన ప్రజలకు వైద్యాధికారులు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యధికారి మంజులవాణి, మడకశిర ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ దివాకర్, ఫోర్డ్ డైరెక్టర్ బదరిష్ , ఐసిటిసి కౌన్సలర్ శ్రీ నరసింహులు ,రోల కౌన్సిలర్ అంజినప్ప, ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వత్థ నారాయణ,డాక్టర్ శ్రీ సాహిత్య ,.సూపర్డెంట్ వరలక్ష్మి, మంజుల, అరుణ్, మూర్తి, కవిత, లలిత, నాగేశ్వరి, లక్ష్మి, సాకమ్మా, అనిత గీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురము రూరల్, అర్బన్, గ్రామ పంచాయతీల్లో 95.85శాతం పింఛన్లు పంపిణి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్, అర్బన్ పరిధిలోని గ్రామ పంచాయతీల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి శనివారం ఒక్కరోజే 95.85శాతం పూర్తయిందని ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. డిసెంబర్ 1 ఆదివారం సెలవు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక రోజు ముందు నవంబర్ 30నే పింఛన్ల పంపిణి కార్యక్రమం చేపట్టిందని, అందులో భాగంగానే అనంతపురము రూరల్ మండలం, అర్బన్ గ్రామ పంచాయితీల్లోని 17,556 మంది వృద్దులు, వితంతు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పింఛన్ దారులకు రూ.7,74,33,000 ఫించన్ సొమ్మును ప్రభుత్వం విడుదల చేయగా, తొలి రోజునే 16,844 మంది ఫించన్‌దారులకు రూ.7,42,20,000లను సచివాలయ ఉద్యోగులు ఉదయం నుంచే ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ సొమ్మును పంపిణి చేశారని ఎంపీడీవో తెలియజేశారు. మిగిలిన ఫించన్‌దారులకు రెండు,మూడు రోజుల్లో వందశాతం పంపిణి పూర్తి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

## దుర్గానికి ముఖ్యమంత్రి వరాల జల్లు

**రాయదుర్గం. మేజర్ న్యూస్ :**
ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాయదుర్గం నియోజక వర్గానికి శనివారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేమకల్లు గ్రామంతోపాటు రాయదుర్గం నియోజక వర్గానికి వరాల జల్లు కురిపించారు. నేమకల్లు గ్రామంలో అర్హులైన 112 మందికి ప్రభుత్వ ఇళ్ళు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కొత్త రేషన్ కార్డులు, సురక్షితమైన తాగు నీరు సరఫరా



చేయడానికి ఇంటికి కొళాయి ఏర్పాటు చేస్తామ న్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినోద్ కుమార్‌ను ఆయన ఆదేశించారు. కోటి రూపాయలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతామని, సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కరెంట్ బిల్లుల సమస్య లేకుండా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్య లు చేపట్టినట్లు తెలిపారు. బీసీ, వెనుకబడిన వర్గాలకు సబ్సీడీ ధరతో ప్యానల్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ స్థులందరూ సద్వినియోగం చేసుకుని, విద్యుత్ సమస్యకు చెక్ పెట్టాలన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వినతిమేరకు జీడీపల్లి నుండి బీటీపీకి క్రిష్ణాజలాలను రప్పించే పథకం అర్ధాంతరంగా ఆగిందని, దానిని పున: ప్రారంభించడం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే తుంగ భద్ర హెచ్చెల్సీ కాలువ పనులు ఆధునీకరణకు హంద్రీనీవా నీటిని మళ్ళించేందుకు చేపట్టే 34-36 ప్యాకేజీల క్రింద చేపట్టే మాల్యం, ఆవులదట్ల బ్రాంచి కాలువల పనులకు నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. బొమ్మనహాళ్, డీ.హీరేహాళ్ మండలాల్లో పరిశ్రమల క్లస్టర్ తయారీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్ కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో విస్తరించిన ఇసుక మేటలు, దిబ్బలను తొలగించే ఎడారి నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. బొమ్మనహాళ్ ఫీడర్ చానల్స్‌లో పూడిక తీతకు కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు. నేమకల్లు - ఉంతకల్లు గ్రామాల మధ్య నిర్మించే 5 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. డి.హీరేహాళ్ సమీపంలో పర్కులేషన్ ట్యాంక్ నిర్మాణం, శ్రీధర్‌ఘట్ట చెరువుకు తుంగభద్ర ఎగువ కాలువ నీటిని మళ్ళించి రైతులకు సాగునీరు అందించ డానికి ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించనున్నట్లు తెలిపారు. అలాగే రాయదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వాల ని మీ ఎమెల్యే కాలవ శ్రీనివాసులు పట్టుపడుతున్నాడని చలోక్తులు విసిరారు. కాలవ శ్రీనివాసులు కోరిక మేరకు ప్రత్యేక నిధుల ఇచ్చి అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. అనంతరం ఆయన హెలిప్యాడ్ వద్ద ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో జిల్లా అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య, పన్నులు మరియు శాసన సభ వ్యవహారాల శాఖమంత్రి పయ్యావుల కేశవ్, వెనుకబడిన తరగతుల సంక్షమం, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథితోపాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, పరిటాల సునీత, జేసి అస్మిత్ రెడ్డి, గుమ్మనూరు జయరామ్, బండారు శ్రావణి, ఎం.ఎస్.రాజు, కందికుంట వెంకటప్రసాద్, సింధూర రెడ్డి, ఆర్టీసి కడప రీజనల్ చేర్మెన్ పూల నాగరాజు, మాజీ ఎమ్మెల్యేలు పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర సెర్ఫ్ సీఈఓ వీరపాండియన్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, జాయింట్



### సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**మడకశిర, మేజర్ న్యూస్** :ఎంటీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణి కార్యక్రమంలో భాగంగా శని వారం రాయదుర్గం నియోజక వర్గం నేమాకల్లు గ్రామానికి వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు ను హెలిప్యా డ్ వద్ద స్థానిక శాసన సభ్యులు ఎమ్ ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మర్యాద పూర్వకంగా కలిసి ఘనం గా స్వాగతం పలికారు.అనంతరం సీఎం చంద్ర బాబు బాబు నాయునికి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందచేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ప్రతిమను సీఎం చంద్రబాబు నాయుడికి వారు అందచేశారు.ఈ కార్యక్రమం లో అధికా రులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.









### సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఘన స్వాగతం పలికారు.నేమకల్లు హెలీప్యాడ్ వద్దకు వెళ్ళి పుష్పగు చ్ఛం అందించి సీఎంకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ ఒకటో తారీఖున ఇవ్వాల్సిన పింఛన్ నవంబర్ 30న



ఒకరోజు ముందే అందిస్తుండటం ఎంతో సంతోషకర మని తెలియజేశారు. దీంతో అవ్వ,తాతలు, పింఛన్ దారులందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు.ఈ ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఆమె తెలియజేశారు.



### ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన కదిరి ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా లోని నేమకల్లు లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహిం చిన సమావేశంలో సైతం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

## అర్బన్ నియోజకవర్గ సమస్యలు.. ముఖ్యమంత్రి దృష్టికి..

### అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే దగ్గుపాటి వినతి

**నేమకల్లులో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డ్ తరలింపుపై విజ్ఞాపనలు**

**అనంతపురం మేజర్ న్యూస్** : అనంతపురం అర్బన్ నియోజకవర్గం లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. రాయదుర్గం నియోజ కవర్గం నేమకల్లులో పింఛన్ల పంపిణీ కోసం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. నేమకల్లులో సీఎంకు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంత రం ముఖ్యమంత్రి పాల్గొన్న పలు కార్యక్రమాల్లో జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నా రు. చంద్రబాబు జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో నిర్వహిం చిన అంతర్గత సమావేశంలో కూడా దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి పలు అంశా లు తీసుకెళ్లారు. నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యం లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించా లన్నారు. అలాగే డంపింగ్ యార్డు తరలింపుకు స్థలం కేటాయింపుపై కూడా విజ్ఞప్తి చేశారు. మరువ వంక, నడిమి వంకల కు ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం గురించి కూడా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్బన్ నియోజకవర్గం లోని నాలుగు పంచాయతీలకు అదనంగా నిధులు కేటాయించాలని కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.











# పెన్షన్ పంపిణీలో జిల్లాలో తాడిపత్రి మున్సిపాలిటీ టాప్

## – 98.26% పెన్షన్ పంపిణీలో పట్టు సాధించిన సబ్బి శివరామకృష్ణ

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శనివారం తెల్లవారుజాము నుంచి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ పర్యవేక్షణలో ప్రారంభించారు. డిసెంబర్1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 30వ తేదీ శనివారం పెన్షన్లు పంపిణీ చేపట్టారు. పెన్షన్ పంపిణీలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో అనంతపురం జిల్లా మొదటి స్థానం లో ఉండగా జిల్లాలో తాడిపత్రి మున్సిపాలిటీ 98.26% పెన్షన్ పంపిణీ పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచినట్లు కమిషనర్ సబ్బి శివరామకృష్ణ తెలిపారు. అలాగే పంపిణీ చేసిన పెన్షన్లు 9,750 పెన్షన్ కాను 9580 పెన్షన్ పంపిణీ చేయగా 170 పెన్షన్స్ పెడింగ్ ఉన్నట్లు తెలిపారు. పెన్షన్ నగదు మొత్తం4,24,42,500కాను 4,16,6500 పంపిణీ చేసినట్లు తెలిపారు. దీంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సబ్బి



శివరామకృష్ణ మరోసారి పట్టు సాధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బుడ్డప్పనగర్‌లో సివిల్ రైట్స్ డే నిర్వహణ

## – రాజ్యాంగం కల్పించిన చట్టాలు, పౌరహక్కులు గురించి తెలుసుకుని తదనుగుణంగా జీవించాలని సి.ఐ విజ్ఞప్తి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు ఈరోజు స్థానిక బుడ్డప్పనగర్ లో "సివిల్ రైట్స్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒన్ టౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొని రాజ్యాంగం ప్రసాదించిన చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు. స్థానికులతో ముఖాముఖిగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. రాజ్యాంగం కల్పించిన చట్టాలు, పౌరహక్కులు గురించి తెలుసుకుని తదనుగుణంగా జీవించాలని కోరారు. ప్రజలందరూ సమానమేనని... ఎక్కడా వివక్ష లేకుండా ఒకర్నొకరు గౌరవంచుకుంటూ ప్రశాంతంగా జీవించాలని సూచించారు.



# పీవీకేకే ఐటీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రుద్రం పేట, పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు మంది ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు చెన్నైలో గతవారం జరిగిన ప్రాంగణ నియామకాలలో ఎంపికయ్యారు. శనివారం నియామక పత్రాలు వచ్చాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. 'చెన్నై కు చెందిన ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ వస్తు తయారీ సంస్థ అయిన శ్రీ అభిరామి ఇంజనీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో జరిగిన ప్రాంగణ నియామకాలలో పీవీకేకే ఐటీ ఈఈఈ విభాగం చివరి సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.

చెన్నై కేంద్రంగా 1992లో స్థాపించబడిన శ్రీ అభిరామి ఇంజనీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ విద్యుత్ మోటార్లు, జనరేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల రీ–మాన్యుఫ్యాక్చరింగ్‌లో ప్రతిష్ఠాత్మక సంస్థగా నిలిచింది. సంస్థ తన ప్రావీణ్యాన్ని విస్తరించి, శ్రీ అభిరామి ఎలక్ట్రికల్ ఇంజనీర్లు అనే పేరుతో ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డ్స్ తయారీలోనూ అద్వితీయంగా రాణిస్తోంది. 500 మందికి పైగా ఉద్యోగులతో 20కి పైగా కేంద్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సేవలందిస్తోంది. సంస్థలో నేబల్ (ఎన్ఏబీఎల్) అనుమతి పొందిన ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ టెస్టింగ్ లాబొరేటరీ ఉండటం, వారి నాణ్యతా ప్రమాణాలకు చాటి చెప్పే ఉదాహరణ. ఈ ప్రముఖ సంస్థ, తాజాగా పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్, అనంతపురంకు చెందిన విద్యార్థులను ఎంపిక చేయడం గర్వకారణంగా ఉంది. ఫైనల్ ఇయర్ ఈఈఈ విభాగం విద్యార్థులలో నుంచి కింది అభ్యర్థులు ఎంపికయ్యారు. వసీం అక్బర్ చిగిరి, జస్వంత్ కుమార్ బస్తా, సతీష్ బాబు పెర్మి, రాజేష్ అల్లెల, శ్రీ కాంత మురిమి విద్యార్థుల ప్రతిభకు తగిన గుర్తింపు లభించడంతో పాటు, వారు తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు మంచి అవకాశం పొందారు.

పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల విద్యా ప్రమాణాలకు ఇది గౌరవప్రదమైన సందర్భం. విద్యార్థులు తమకున్న సాంకేతిక నైపుణ్యాలతో శ్రీ అభిరామి ఇంజనీరింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో చేరడం, ఇరు పక్షాలకు గొప్ప ముందడుగు." అని తెలిపారు. పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ వారి విద్యార్థుల, అధ్యాపకుల ఈ ఘన విజయం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, ప్రత్యేకాధికారి ప్రో.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ బాబు, ఈఈఈ విభాగాధిపతి మహేష్, ఏఓ డా.మనోహర్ రెడ్డి, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ తదితరులు తమ అభినందనలు తెలియజేసారు.



# ఘనంగా ఉపాధ్యాయుని పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని కరుట్లపల్లి గ్రామంలో సోసియల్ స్టడీస్ ఉపాధ్యాయుడైన ఏ చంద్రశేఖరరాజుకు పదవీ విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సవంత్సరాల విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి కరుట్లపల్లి జిల్లా పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలలో పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు. ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, శేష జీవితం ఆనందంగా గడపాలని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్యమైన వారు పాల్గొన్నారు. ఉద్యోగులు పనిచేస్తున్న సమయంలో అందిన సేవలే గుర్తింపునిస్తాయని స్కూల్ చైర్మన్ రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా వారంతా ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి, దుస్సాలువాలతో సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైతన్య విద్యా సంస్థలో అట్టహాసంగా సాంఘిక వారోత్సవాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంత పురం ఆదిమూర్తినగర్ 9వ బ్రాంచిలో సాంఘిక వారోత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైతన్య స్కూల్ ఏజీఎం సుబ్బా రెడ్డి, నగర పోలీస్ శాఖ రుద్ర వీర చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అనేకమంది సంఘసేవకుల గురించి తెలియచేస్తూ.. వారు చేసిన త్యాగాలు వారికున్న పట్టుదల దీక్ష వారికీ పని మీద ఉన్న నమ్మకం వారి దృఢ సంకల్పం మొదలైన అనేక విషయాలను వారు తెలియచేసారు. ఈ సందర్భంగా పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, వార్త పత్రికలూ వారి సృజనాత్మక కళాప్రదర్శనలు, వకృత్వ పోటీలు, వివిధ ఆహార విలువలు, క్విజ్ నిర్వహణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోటీలలో విజేతలైనపిల్లలకు బహుమతులను అందజేశారు. పాఠశాలలోని ఆయాలకు వారి సేవలకు గుర్తింపుగా బహుమతులను ప్రధానం చేసారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంతా, డీన్ గంగాధర్, ప్రైమరీ ఇంచార్జి దీప, ప్రీ-ప్రైమరీ ఇంచార్జి బత్తులు, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# రజక డైరెక్టర్ రామాంజనేయులును అభినందించిన జేసీ

తాడిపత్రి మేజర్ న్యూస్ :: రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై. రామాంజనేయులు శనివారం జేసీ నివాసంలో స్థానిక ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ని, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా జేసీ మాట్లాడుతూ తాడిపత్రి నివాసి రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణం అని అభినందించారు. అలాగే రజకులకు అండగా నిలిచి సంక్షేమ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన వివరించారు. అనంతరం అనంతరం బిజెపి తాడిపత్రి నియోజక వర్గం కన్వీనర్ రంగనాథ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

